మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.mananationalistvoice.com
epaper.mananationalistvoice.com




ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 123 | 30 సోమవారం, మార్చి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ట, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



# మూసీ పేరిట రూ.లక్షన్నర కోట్ల అవినీతి

## సీఎం బెదిరింపు రాజకీయాలు

## మాజీమంత్రి కేటీఆర్ విమర్శలు

2 లో




2 లో

# బీఆర్ఎస్, బీజేపీలపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

**నేషనలిస్ట్ వాయిస్ హైదరాబాద్:**



బీఆర్ఎస్, బీజేపీలపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మైనింగ్ అక్రమాలపై చర్చకు అవకాశం ఇచ్చామని, సీఐడీ విచారణకు ఆదేశించామని అసెంబ్లీలో తెలిపారు. అయితే బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై విచారణను అడ్డుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని హరీశ్‌రావు బంధువులు చేసిన భూ దోపిడీ, అక్రమాలపై హౌస్ కమిటీ వేయడానికి మేం సిద్ధంగా ఉన్నామన్నారు."బీఆర్ఎస్‌కు కాళేశ్వరం ఏటీఎంగా మారిందని బీజేపీ నేతలు ఆరోపించారు. సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో విచారణ చేస్తారని చెప్పారు. దీంతో ఈ వ్యవహారాన్ని సీబీఐకి ఇచ్చాం. అయినా చర్యలు లేవు. కేంద్రం చర్యలు తీసుకునేలా సభలో వెంకటరమణారెడ్డి సలహా ఇవ్వాలి. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి చెప్పి కాళేశ్వరంపై విచారణ జరిపించలేరా?ఆయనకు చెప్పే ధైర్యం వెంకటరమణారెడ్డికి లేదా?"అని సీఎం ప్రశ్నించారు.




**నేషనలిస్ట్ వాయిస్ హైదరాబాద్ :**

చికెన్ లవర్స్ కు ఇది నిజంగా గుడ్ న్యూసే. గతవారం భారీగా పెరిగిన చికెన్ ధరలు.. ఈ వారం అమాంతం తగ్గిపోయాయి. మార్చి నెల ఆరంభంలో కిలో చికెన్ ధర రూ.360–రూ.400 పలికింది. వేసవి ఉష్ణోగ్రతలు పెరగడంతో కోళ్లు చనిపోవడం, వాటి దాణా ఖర్చులు పెరగడంతో కోళ్ల ఫారమ్ల యజమానులు ధరలను పెంచారు. స్కిన్ లెస్, నార్మల్ చికెన్ ధర కూడా ఆల్ టైమ్ రికార్డుకు చేరింది. గతవారం కేజీ చికెన్ ధర ఏకంగా రూ.400కు చేరడంతో.. చికెన్ ప్రియులంతా సీ ఫుడ్ వైపు మళ్లారు. వారంరోజుల తర్వాత కిలో చికెన్ రేటు ఏకంగా రూ.100 వరకూ తగ్గింది. హైదరాబాద్ లో నేడు స్కిన్ లెస్ చికెన్ కేజీ ధర రూ.270గా ఉండగా.. అటు వరంగల్ లోనూ అదే ధర కొనసాగుతోంది.

# లైంగికదాడి బాధితుల పేర్లు తీర్పుల్లోనూ ప్రస్తావించొద్దు: సుప్రీంకోర్టు

**నేషనలిస్ట్ వాయిస్ హైదరాబాద్:**

లైంగికదాడి బాధితులు, వారి కుటుంబీకుల పేర్లను తీర్పుల్లోనూ ప్రస్తావించరాదని అన్ని హైకోర్టులకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వారిని గుర్తించే అవకాశమున్న ఏ వివరాలనూ ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలో చెప్పరాదని 2018లోనే అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిందని తెలిపింది. లైంగిక నేరాల బాధితులకు సమాజంలో ఇబ్బందులు కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఓ బాలిక వివరాలను న్యూ హైకోర్టు ప్రస్తావించడాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది.



# అసెంబ్లీ నుంచి రెండు రోజులు బీఆర్ఎస్ సభ్యుల సస్పెండ్

**నేషనలిస్ట్ వాయిస్ హైదరాబాద్ :**

తెలంగాణ శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రెండు రోజుల పాటు సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ మేరకు స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. మంత్రి శ్రీధర్‌బాబు తీర్మానం ప్రవేశపెట్టగా స్పీకర్ ఆమోదించారు. హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, కౌశిక్‌రెడ్డి, మాధవరం కృష్ణారావు, లక్ష్మారెడ్డి, అనిల్ జాదవ్, కోవ లక్ష్మి సస్పెండ్ అయిన వారిలో ఉన్నారు. కౌశిక్‌రెడ్డి వ్యవహారం ఎథిక్స్ కమిటీకి పంపించాలని స్పీకర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

## అంగన్వాడీ చిన్నారులకు

# తొలిముద్ద

## బ్రేక్‌ఫాస్ట్ స్కీంకు అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం

## టీచర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ



**నేషనలిస్ట్ వాయిస్ హైదరాబాద్**

అంగన్వాడీ చిన్నారులకు ఇక నుంచి రెడీ టూ కుక్‌ఫుడ్ (ఉప్మా, కిచిడీ మిక్స్)ను బ్రేక్‌ఫాస్ట్‌గా రాష్ట్ర ప్రభుత్వం అందించనుంది. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ కమిటీలో అంగన్వాడీ చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ప్రారంభోత్సవానికి ఒక మంచి నేపథ్యం ఉందని వ్యాఖ్యానించారు. గతంలో దేశంలో నిరక్షరాస్యతను తగ్గించేందుకు, విద్య, సాగునీరు, వ్యవసాయాభివద్ధికి దేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్‌నెహ్రూ ప్రాధాన్యతనిచ్చారని గుర్తుచేశారు. దేశంలో ప్రస్తుతం ఆహార భద్రత ఉన్నప్పటికీ, పౌష్టికాహారం అందడం లేదన్నారు.

మిగతా 2 లో

# ఆర్థిక సంక్షోభంలో పాకిస్తాన్

**నేషనలిస్ట్ వాయిస్ హైదరాబాద్ :**

పశ్చిమాసియా యుద్ధం కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలమవతున్నాయి. చమురు దిగుమతులపై ఆధారపడిన పాక్ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు 30% పెరగడంతో, పాకిస్తాన్‌లో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ ధరలు విపరీతంగా పెరిగాయి. దేశంలో 11 రోజులకు సరిపడా చమురు నిల్వలు మాత్రమే ఉండటంతో, విద్యా సంస్థలకు సెలవులు, ఉద్యోగులకు వర్క్‌ఫ్రం హోం వంటి చర్యలు చేపట్టారు. ప్రధాని షెహబాజ్ షరీఫ్ జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ, కఠిన నిర్ణయాలు ప్రకటించారు. చైనా, సౌదీ అరేబియా, ఐఎంఎఫ్‌ల నుంచి పాక్ సహాయం కోరుతోంది.



## కోల్‌కతా బ్యాటర్ల విధ్వంసం..

# ముంబైకి భారీ లక్ష్యం

**నవతెలంగాణ-హైదరాబాద్ :**

ఐపీఎల్ ఆరంభ పోరులో ముంబైతో జరుగుతున్న మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు భారీ స్కోరు చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా ఓపెనర్లు అజింక్యా రహానే(67), ఫిన్ అలెన్(37) శుభారంభమిచ్చారు. వాంఖడేలో ముంబై బౌలర్లను బెంబేలెత్తిస్తూ బౌండరీలతో విరుచుకుపడ్డారు. ఆ తరువాత కెమెరున్ గ్రీన్ (18) తక్కువ పరుగులకే వెనుదిరగగా రఘువంశీ (51) అద్భుత అర్ధసెంచరీతో ఆలరించాడు. రింకు సింగ్ (33) పరుగులు చేయడంతో కోల్‌కతా జట్టు నిర్ణిత 20 ఓవర్లకు 220 భారీ స్కోరు నమోదు చేసింది. దీంతో ముంబై జట్టుకు 221 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ముంబై బౌలర్లతో శార్దుల్ ఠాకుర్ మూడు వికెట్లు తీయగా పాండ్యా ఒక వికెట్ తీశాడు.





# సంపాదకీయం

## ఆనతినీయవా! ప్రభూ!

"నేను ఖమ్మం భారతమ్మ గారి దుకాణంలో నెలవారి సరుకులు కొనుక్కుంటాను. దయచేసి అనుమతి ఇవ్వగలరు. భవదియుడు-సీతారాం". ఇది నిన్న ఫేస్‌బుక్‌లో కవి మిత్రుడు పెట్టిన సాదాసీదా పోస్టు. దీనికి లైక్‌కొడుతూ "నేను కరుణ మెడికల్స్‌లో మందులు ఈ వారానికి కొనుక్కోవాలి. అనుమతించండి" అని కామెంట్ పెట్టాను.కొందరికి ఈ పోస్టు అంతరార్థం అర్థం కాలేదు.కొందరు ఇట్టే పసికట్టేసారు. 146కోట్ల ప్రజల ఆత్మగౌరవంపై ఎక్కుపెట్టిన అస్త్రం అది. ఒక దేశం పరువుకు సంబంధించిన సమస్య. ఇంతకన్న వ్యంగ్యంగా కవి ఏం వివరించగలడు! ఎంత బాధను అవేదనను కడుపులో దాచుకుంటే ఆ మాటలు పెల్లుబుకాయి.

ఇంతకన్న దీనంగా ఏం దేబు రించగలడు! జరుగుతున్న సంఘటనలు, పరిణామాలు, ఎవరినీ కదిలించడం లేదేమీ! మనుషులు, దేశ ప్రజలు, బుద్ధిజీవులు ప్రతిస్పందించడం మానుకున్నారా? నాకెందుకులే అని ఊరుకుంటున్నారా! ఇంతకన్న దారిద్ర్యం ఏముంది! సిగ్గుపడేలా చేస్తున్న ఈ దిగజారుడుతనం తలవంపులు కలిగించడం లేదూ! తూటాలకు కూడా వెరవకుండా వందేమాతరం అంటూ మూడు రంగుల జెండాను పైకెగరేస్తూనే ప్రాణాలు వొదిలిన త్యాగధనుల నేల వారసత్వమేనా ఇంత దిగజారింది! స్వేచ్ఛ కోసం, స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన వీరులగన్న గడ్డ, ఆ పౌరుషత్వాన్ని ఎందుకు, ఎలా కోల్పోయింది. మాట్లాడితే యాభై ఆరించుల ఛాతీగల ధైర్యంగా చెప్పుకున్న వాళ్లు, గొంతులోంచి చిన్నమాటను ఉపయోగించడం లేదెందుకు! వాడు పబ్లిక్‌గానే రష్యాదగ్గర, ఇరాన్ దగ్గర చమురు కొనవద్దన్నప్పుడూ ఒక్కమాట పెగల్లేదు.

దానికి బదులుగా నా దగ్గరే కొనాలని హకుం జారీచేసినా, తల ఊపాం తప్ప, ఏమీ మాట్లాడలేదు. ఇప్పుడు యుద్ధ సందర్భంగా, ఒక నెలరోజులు మీకు వెసులుబాటు కలిపిస్తున్నాను.రష్యా దగ్గర కొనుక్కోండి అని నెలరోజుల స్వాతంత్ర్యాన్ని ప్రకటించినపుడూ, డూడూ బసవన్నలా ఉపేసాం. మేము ఫలానా దేశం దగ్గర కొనుక్కుం టాము. మాకు అనుమతి ఇవ్వండి అనీ అర్జీ పెట్టుకోవడం ఏం తెలియజేస్తున్నది! మన డబ్బులు, మన స్వతంత్ర దేశం, సార్వభౌమ దేశం, ఎవరినుంచి కొనాలన్నా ట్రంపుగారి అనుమతి పొందాలి. ఈ సందర్భాన్ని కవి ఎంత సూటిగా, ముఖం మీద కొట్టినట్టు చెప్పాడు. అయిననూ మనవాళ్లకు చలనం కలిగిందా, ఏమో!

రవి అస్తమించని సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించి తరిమికొట్టిన అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్, కొమురంభీమ్, ఆజాద్ చంద్రశేఖర్ లాంటి యోధానుయోధుల వీరచరితగల దేశం అమెరికా ఆజ్ఞలకు తలవంచడం, మనదేశ స్వాతంత్ర్య సార్వభౌమత్వాలను కోల్పోవడం కాదా! ప్రజలు, ప్రాంతాలు, జాతులు, మతాలు ఎన్ని రకాలుగా ఉన్నప్పటికీ, వైవిధ్యాలతో కొనసాగినప్పటికీ స్వేచ్ఛ కోసం పోరాడుతుంటే, వారికి కూడా సంఘీభావంగా నిలిచి, మద్దతు ప్రకటించిన అలీన ఉద్యమాన్ని నడిపిన, నాయకత్వం వహించిన దేశంగా పేరు పొందిన వాళ్లం మనం. ఇప్పుడు అమెరికా, ఇజ్రాయిల్, అంతర్జాతీయ చట్టాలకు, న్యాయసూత్రాలకు వ్యతిరేకంగా ఇరాన్‌పై దాడులు చేస్తుంటే, ఇది సరికాదు, అని చెప్పలేకపోయాం. కనీసం మనకు ఎప్పటినుంచో స్నేహితుడు అయిన ఇరాన్ నేతను హత్యచేస్తే, ఖండించడం అటుంచి, సంతాపమూ వెంటనే ప్రకటించలేని అసహాయ, అమానవీయస్థితికి దిగజారిపోయాం. 165 మంది చిన్నపిల్లలను అతి దారుణంగా బాంబులేసి చంపేసినా చలించకపోవడం, ఖండించకపోవడం ఎంత అన్యాయం! రెండు వందల యేండ్లు సామ్రాజ్యవాదంతో పోరాడిన వారసత్వం, నేడు ప్రపంచాన్ని యుద్ధ బీభత్సంలోకి దింపిన సామ్రాజ్యవాద అమెరికాకు సాగిలపడటం ప్రభుత్వ వైఫల్యానికి, లొంగుబాటుకు నిదర్శనం. ఎందుకీ లొంగుబాటు! ఈ నాయకుల రహస్య చిట్టాలేమయినా ట్రంపు తన చేతిలో పెట్టుకుని ఉన్నాడా! ఎఫ్‌స్టీన్ ఫైల్స్‌లోని నిజా నిజాలు ఇంకా బయటపడాల్సి ఉంది. 'హతులెవరో తెలుసు, హంతకులెవరో తెలుసు, అయినా, అన్యాయం అని అనకపోవడమే అసలు నేరం! కదా! అపార దేశ భక్తిగల వాళ్లు మనల్ని పరిపాలిస్తున్నారని ప్రజలు భ్రమపడుతున్నారు. దేశాన్ని నిర్లజ్జగా అగ్రరాజ్య ఆజ్ఞలకు తలొగ్గడం ప్రత్యక్షంగా చూస్తున్నాము. ఇంతటి వెన్నెముక లేని దేశంగా గతంలో ఎప్పుడూ లేదు. ఇప్పటికయినా ప్రజలు అప్రమత్తమయి, ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రతిస్పందించాల్సి ఉంది. లేదంటే స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు కోల్పోతాము.

# ట్రంప్ కు వ్యతిరేకంగా అమెరికా, ఐరోపాలో భారీ నిరసనలు

మొదటిపేజీ తరువాయి

**(నేషనలిస్ట్ వాయిస్) హైదరాబాద్ :**

ఇరాన్ పై ఏకపక్షంగా యుద్ధాన్ని ప్రారంభించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నకు సొంత దేశంలోనే నిరసన సెగలు తగులుతున్నాయి. ఇరాన్‌పై యుద్ధం, ట్రంప్ వలసల విధానాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలు భారీ సంఖ్యలో వీధుల్లోకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేశారు. అమెరికాతో పాటు ఐరోపాలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు గళమెత్తారు. పుట్ డౌన్ ద క్రౌన్, క్లౌన్, నో కింగ్స్ వంటి నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శించారు. ఇరాన్‌తో నెల రోజులుగా భీకరంగా సాగుతోన్న యుద్ధం కారణంగా అమెరికాలో నిత్యవసరాల ధరలు పెరగడం, ఇంధన సంక్షోభం ఏర్పడటంతో ఆగ్రహానికి గురైన ప్రజలు రోడ్డెక్కి ట్రంప్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పారు. అనవసరమైన యుద్ధంలో తలదూర్చి అమెరికాకు నష్టం కలిగిస్తున్నారంటూ ట్రంప్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అమెరికాలోని 50 రాష్ట్రాలతో పాటు ఐరోపాలోని ప్రధాన నగరాల్లో సుమారు 90 లక్షల మంది ఈ నిరసనల్లో పాల్గొన్నట్లు సమాచారం. ముఖ్యంగా మిన్నెసోటా ఈ నిరసనలకు కేంద్ర బిందువుగా మారింది. ట్రంప్ కఠిన వలసల వైఖరిని వ్యతిరేకిస్తూ లక్షలాది మంది సెయింట్ పాల్‌లోని క్యాపిటల్ లాన్ దగ్గర ర్యాలీ నిర్వహించారు. అలాగే, వాషింగ్టన్ డీసీలోని లింకన్ మెమోరియల్ నుంచి నేషనల్ మాల్ వరకు వందలాది మంది ఆందోళనకారులు శంఖాలు ఊదుతూ, డప్పులు కొడుతూ ర్యాలీగా వెళ్లారు. యూరప్ దేశాల్లోని రోమ్, లండన్, పారిస్, ఆమ్‌స్టర్‌డ్యామ్, మాడ్రిడ్ వంటి ప్రధాన నగరాల్లో కూడా పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. 'మాకు ప్రజాస్వామ్యం కావాలి నిరంకుశత్వం వద్దు'.. పాలకుడు కావాలి డిక్టేటర్ వద్దు అంటూ నినాదాలు హోరెత్తించారు. అమెరికా చరిత్రలోనే ఇవి అతిపెద్ద పౌర నిరసనలుగా నిలవనున్నాయని నిర్వాహకులు అంచనా వేశారు.

మొదటిపేజీ తరువాయి

## మూసీ పేరిట రూ.లక్షన్నర కోట్ల అవినీతి

**(నేషనలిస్ట్ వాయిస్) హైదరాబాద్**

రాష్ట్రంలో తన స్కాంలు, అవినీతి గురించి ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బెదిరింపులకు దిగుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. శనివారం అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మైనింగ్ అక్రమాలను ప్రశ్నించిన సందర్భంలో కూడా ప్రతిపక్షాన్ని బెదిరించే ధోరణి ప్రదర్శించారన్నారు. రేవంత్‌రెడ్డికి బెదిరింపులు అలవాటైపోయాయనీ, అలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ ఎప్పటికీ భయపడదని స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్టు పేరుతో జరుగుతున్న అవినీతిపై కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం అసెంబ్లీ మీడియా హాల్లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు ఒక్క రూపాయి లేదని చెప్పే సీఎం, తన అవినీతి సొమ్ము కోసం మూసీ పేరిట రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తానని ప్రకటించడం దారుణమని తప్పుపట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.16 వేల కోట్లతో రూపొందించిన సమగ్ర ప్రణాళికను పక్కన పెట్టి, భారీ అంచనాలతో అవినీతి కార్యక్రమాన్ని చేపట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం మూసీ నదిలో మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణాన్ని దాదాపుగా పూర్తి చేసిందనీ, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని మూసీలోకి పంపించే ప్రణాళిక కూడా సిద్ధంగా ఉందని గుర్తుచేశారు. మూసీ ప్రాజెక్టు పేరుతో లక్షలాది ఇండ్లను కూల్చివేయడానికి, దాదాపు 3 వేల ఎకరాల భూమిని సేకరించి కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. ఒకవైపు మూసీ ఒడ్డున ఉన్న ఇండ్లు చట్ట విరుద్ధమని చెప్పే ప్రభుత్వం, అదే ప్రాంతంలో భారీ హోటళ్లు, బిజినెస్ సెంటర్లు నిర్మించాలనుకోవడం ద్వంద్వ వైఖరి అని విమర్శించారు. అవినీతిని తాను ప్రశ్నిస్తే "శివతాండవం చేస్తాను" అంటూ సీఎం మాట్లాడటం ఆయన అహంకారానికి నిదర్శనమని అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రం "పిచ్చోడి చేతిలో రాయి" లాగా మారిందనీ, అభయహస్తం పేరుతో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి రెండున్నరేండ్ల నుంచి మోసం చేస్తున్నారని దుఉయ్యబట్టారు. మూసీ ప్రాజెక్టుపై అసలు ప్రణాళికలు లేకుండా, డీపీఆర్ కూడా సిద్ధం చేయకుండా అడ్డగోలుగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఇండ్లు కూల్చకుండా, భూములు స్వాధీనం చేసుకోకుండా శాస్త్రీయ పద్ధతిలో మూసీ శుద్ధి చేస్తే బీఆర్ఎస్ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దుర్మార్గమని కేటీఆర్ మండిపడ్డారు. ఏప్రిల్ మెదటివారంలో మేధావులు, పర్యావరణ నిపుణుల తో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. అలాగే ఏప్రిల్ 14 వరకు ప్రతీ కాలేజీ, బస్తీలో ప్రచారం చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పిస్తామని చెప్పారు. అంబేద్కర్ విగ్రహాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనీ, లేకపోతే ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా వేలాది మందితో వెళ్లి తాళాలు బద్దలుకొట్టి ఘనంగా వేడుకలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## రోడ్డు వేశారు కల్వర్టు నిర్మాణం మరిచారు

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మార్చి 29**

చండూరు మాల్ ప్రధాన రహదారి అయిన అయిన చండూరు మండలం ధోనిపాముల గ్రామం వద్ద రోడ్డు వెడల్పు కార్యక్రమం పూర్తిచేసి కల్వర్టు నిర్మాణం చేయకుండా అసంపూర్తిగా వదిలి వేయడం జరిగింది. చండూరు మాల్ ప్రధాన రహదారి అయిన నిత్యం వందలాది వాహనాలు రోడ్డు వెంట వెళ్తూ ఉంటాయి. కల్వర్టు నిర్మాణం వద్ద లోతు ఎక్కువగా ఉండడంతో ప్రమాదకరంగా ఉన్నది. ప్రమాదాలు జరగకముందే ఆర్ అండ్ బి అధికారులు దీనిపై దృష్టి పెట్టి త్వరగా కల్వర్టు నిర్మాణం పూర్తి చేయాలి.





మొదటిపేజీ తరువాయి

## అంగన్వాడీ చిన్నారులకు తొలిముద్ద

అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టికాహారం అందించే బాధ్యత తీసుకుందని తెలిపారు. ప్రభుత్వం ఎన్ని మంచి ప్రణాళికలు చేసినా అమలు చేయాల్సింది అంగన్వాడీ టీచర్లు మాత్రమేనని చెప్పారు. అందుకే ప్రభుత్వం వారిపై గురుతర బాధ్యత పెట్టిందని చెప్పారు. అంగన్వాడీల్లో చిన్నారులను సొంత బిడ్డల్లా చూసుకుని వారికి పౌష్టికాహారం అందించాలని సూచించారు. సిబ్బందిని ప్రభుత్వం కుటుంబ సభ్యుల్లా భావిస్తున్నదని తెలిపారు. 'మీ సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాం. ఏ మాత్రం ఆర్థిక వెసులుబాటు కలిగినా ముందుగా మీ సమస్యలనే పరిష్కరిస్తామ'ని సీఎం అంగన్వాడీలకు హామీ ఇచ్చారు. అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ఆరేండ్ల లోపు పిల్లలకు పౌష్టికాహారం అందితేనే వారిలో మానసిక ఎదుగుదల ఉంటుందని చెప్పారు. పోష్టికాహారం లేకపోవడం వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయని వివరించారు. భవిష్యత్‌లో అవే అనారోగ్య సమస్యలకు దారితీస్తున్నాయని తెలిపారు. అలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకే ప్రభుత్వం ఇలాంటి పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్లకు సీఎం మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఫుడ్ కార్పొరేషన్ చైర్మెన్ ఫహీం, చైల్డ్ వెల్ఫేర్ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్‌రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ అనితా రామచంద్రన్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ పరీక్షనవభారత శక్షరత కార్యక్రమానికి హాజరైన గ్రామ సర్పంచ్ బోయిన వేణు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 29**

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో అమ్మకు అక్షరమాల ఉల్లాస్ పరీక్షనవభారత అక్షరత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బోయిన వేణు పాల్గొన్నారు. ఉప సర్పంచ్ సూరేపల్లి ప్రేమకుమార్ బైర్ లక్ష్మీనారాయణ జిడుగు బ్రహ్మం గ్రామ కె రమాదేవి టి కోటేశ్వరీ తదితరులు పాల్గొన్నారు



## శ్రీ రక్ష ఆరోగ్య యాత్ర బృందం శ్రీరక్ష ఆరోగ్య యాత్ర

ఖమ్మం జిల్లా, బోనకల్ మండలం, రావినూతలగ్రామం సర్పంచ్,భూక్య భద్రం నాయక్ .ఉప సర్పంచ్ . దొండపాటి సత్యనారాయణ దొండపాటి నాగేశ్వరరావు మైనేని నారాయణ వట్టికుండ కృష్ణ జోనిబొయిన గురువయ్య చేబ్రోలు మల్లికార్జున రావు షేక్ జానీ గుగులోతు నరేష్ తాళ్లూరి సురేష్ బోయినపల్లి గోపాల్ చేబ్రోలు చిన్న మల్లికార్జున రావు బీపీ నాయక్ మరియు శ్రీ రక్ష ఆరోగ్య యాత్ర బృందం శ్రీరక్ష ఆరోగ్య యాత్రలో పాల్గొన్నారు శ్రీ రక్ష హాస్పిటల్ డాక్టర్. గోంగూర వెంకటేశ్వర్లు





మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284



# బ్యూజీ బ్రైన్స్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

కూకట్‌పల్లి, అల్విన్ కాలనీ, సెకండ్ ఫేస్‌లో ఉన్న బ్యూజీ బ్రైన్స్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌లుగా చెఫ్ ప్రభాకర్ రావు, శ్రీనివాస్ రావు, విజయ లక్ష్మి, శ్రీధర్, కళ్యాణ్ పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ జయ లక్ష్మి స్టాఫ్ సభ్యులు ఈ వేడుకలో పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన కుచిపుడి, భరతనాట్యం ఇతర నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకర్షించాయి. తల్లిదండ్రులు పిల్లలు ఉత్సాహంగా ఈ గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో పాల్గొన్నారు. రాజేష్ బదోని స్మితా బదోని పిల్లలు అనిరుధ్ బదోని, రుద్ర బదోని ఈ వేడుకలో అవార్డులు షీల్డ్స్ అందుకున్నారు. బ్రాహ్మణ కుటుంబానికి చెందిన ఈ పాఠశాల యజమానులు తెలంగాణ సంస్కృతిని, అన్ని మతాల విద్యార్థులకు నేర్పుతూ, విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దుతున్నారు.





# మహిళా శక్తి ఉల్లాస్ కార్యక్రమంలో పరీక్షల ప్రారంభం.

నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహిళా శక్తి ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ఎన్ఐఓఎస్ / ఎఫ్ఎల్ఎన్ఏటి పరీక్షలు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చిన్న వాల్గోట్ గ్రామ సర్పంచ్ దడివే గణేష్ , ఉప సర్పంచ్ రోండ్ల గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మహిళల పరీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల సాధికారతకు విద్య ఎంతో అవసరమని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో సి.ఏ రాజేశ్వర్ , సీసీ సత్యానంద్,ఏపిఎం సువర్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.



# మెట్టు తండాలో డ్రైనేజీ పనులను ప్రారంభించిన సర్పంచ్...

నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం జంగిలోడి తండా గ్రామ పంచాయతీ నిధులతో ఆదివారం సర్పంచ్ భుక్య గంగాధర్ మెట్టు తండాలో డ్రైనేజీ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం గ్రామ అభివృద్ధి దిశగా కీలక అడుగుగా భావిస్తున్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అదితి గా జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గొల్ల ఎర్రన్న హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీలర్ రమేష్, ఉప సర్పంచ్ కౌసల్య రెడ్డి, తాండ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ ప్రతినిధులు, స్థానికులు మాట్లాడుతూ, తండాలో చాలా కాలంగా ఉన్న జల నిల్వ సమస్యలకు ఈ డ్రైనేజీ పనులు పరిష్కారం చూపుతాయని తెలిపారు. వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఈ పనులు ఎంతో ఉపశమనం కలిగిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి పనులు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని స్థానికులు కోరారు.



# 37వ డివిజన్ అభివృద్ధిపై కార్పోరేటర్ ఫోకస్

## -డ్రైనేజీలు పారిశుధ్యం శుభ్రతపైనే ప్రధాన దృష్టి -ఎండాకాలం దృష్ట్యా నిరంతర నీటి సరఫరా జరిగే విధంగా చర్యలు

## -నేడు పాలకవర్గ సమావేశం- సమస్యలపై చర్చించనున్న కార్పొరేటర్ మల్లెల స్వప్న కుమారి రవిచంద్ర






**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 29(నేషనలిస్ట్ వాయిస్):**

కొత్తగూడెం పాల్వంచ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ 37వ డివిజన్ అభివృద్ధిపై స్థానిక మహిళ కార్పొరేటర్ మల్లెల స్వప్నకుమారి రవిచంద్ర ఫోకస్ పెట్టారు. డివిజన్ ప్రజలకు ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రధానంగా పరిశుద్ధం పైనే దృష్టి సారించారు. కార్పొరేటర్ ఎన్నికైన నాటినుండి నేటి వరకు డివిజన్లోని డ్రైనేజీలను శుభ్రం చేయించడం అనంతరం ఆ చెత్తను తొలగించడం వంటి కార్యక్రమాలను ముమ్మరం చేస్తున్నారు. డ్రైనేజీలో పేరుకుపోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య సిబ్బంది చేత తీసివేయిస్తూ కాలువలో మురుగునీరు సక్రమంగా పోయే విధంగా చర్యలు చేపడుతున్నారు. ఎండాకాలం దృష్ట్యా డివిజన్లో నీటి సమస్య లేకుండా కార్పొరేటర్ అధికారులతో మాట్లాడి అప్రమత్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారుల పారిశుద్ధ్య సిబ్బంది సహకారంతో కార్పొరేటర్ మల్లెల స్వప్నకుమారి రవిచంద్ర 37వ డివిజన్ అభివృద్ధి చేయడంలో చూపిస్తున్న శ్రద్ధ పట్ల పలువురు అభినందిస్తున్నారు. సమావేశంలో అధికారుల దృష్టికి సమస్యలు..కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం మొట్టమొదటి సమావేశం జరగనున్నది. ఈ సమావేశంలో పాల్వంచ 37వ డివిజన్లోని నెలకొని ఉన్న ప్రధానమైన సమస్యలను కార్పొరేటర్ మల్లెల స్వప్నకుమారి రవిచంద్ర అధికారుల దృష్టికి తీసుకువెళ్లనున్నారు.

# తూప్రాన్ సుష్మా హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్స రెండు కిలోల ఫైబ్రాడ్ గర్భాశయ కనతీ తొలగింపు





**తూప్రాన్, మార్చి 29 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

తూప్రాన్ పట్టణంలోని సుష్మా హాస్పిటల్‌లో ఆదివారం అరుదైన శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. సుమారు రెండు కిలోల బరువున్న గర్భాశయ ఫైబ్రాయిడ్ కనతీని వైద్యులు తొలగించారు.
తూప్రాన్ మండలం ధాతర్‌పల్లి గ్రామానికి చెందిన బోసభోయిన లక్ష్మీ (45) తీవ్ర కడుపునొప్పి, రక్తహీనత సమస్యలతో ఆసుపత్రిలో చేరారు. వైద్యులు వివిధ పరీక్షలు నిర్వహించగా, ఆమె గర్భాశయంలో పిల్లల సంచితో పాటు భారీగా పెరిగిన ఫైబ్రాయిడ్ కనతీ ఉన్నట్లు స్కానింగ్ ద్వారా గుర్తించారు.
రోగికి అరుదైన 'బి నెగిటివ్' రక్తగ్రూప్ ఉండటం వల్ల చికిత్సలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. ఆమె ఇద్దరు కుమారుల రక్తగ్రూప్ సరిపోవడంతో అవసరమైన రక్తాన్ని సమకూర్చి శస్త్రచికిత్సకు సిద్ధం చేశారు.
ఈ క్లిష్టమైన ఆపరేషన్‌ను నిపుణులైన డాక్టర్లు డాక్టర్ హేమరాజ్ సింగ్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ తిరుపతి, లయన్ డాక్టర్ ప్రదీప్ సింహల బృందం దాదాపు రెండు గంటలపాటు శ్రమించి విజయవంతంగా పూర్తి చేశారు. శస్త్రచికిత్స ద్వారా సుమారు రెండు కిలోల బరువున్న ఫైబ్రాయిడ్ గడ్డను తొలగించినట్లు డాక్టర్ ప్రదీప్ సింహ తెలిపారు.
ప్రస్తుతం రోగి ఆరోగ్యం స్థిరంగా ఉందని, త్వరలోనే పూర్తిగా కోలుకునే అవకాశముందని వైద్యులు తెలిపారు. స్థానికంగా ఇలాంటి అరుదైన శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించడం పట్ల ప్రజలు వైద్య బృందాన్ని అభినందిస్తున్నారు.

# వెల్దుర్తి మండలంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల కఠిన చర్యలు

**తూప్రాన్, మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం పంతులపల్లి -- బస్వాపూర్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్న ఘటనను పోలీసులు బయటపెట్టారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు గుర్తించి వెంటనే అడ్డుకున్నారు. అనంతరం ఆ ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని ఎల్దుర్తి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మండలంలో పెరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకంఇటీవలి కాలంలో వెల్దుర్తి మండల పరిధిలో అక్రమంగా ఇసుక తవ్వకం మరియు రవాణా జరుగుతున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. అనుమతులు లేకుండా ఇసుకను తవ్వడం, తరలించడం వల్ల ప్రభుత్వానికి భారీగా ఆదాయ నష్టం కలుగుతోందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా, నియంత్రణ లేకుండా ఇసుక తవ్వకం కొనసాగితే పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రత్యేక బృందాలతో కట్టుదిట్టమైన చర్యలుఈ నేపథ్యంలో అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. రాత్రి పూట గస్తీ పెంపుఅనుమానాస్పద వాహనాల తనిఖీలుకీలక మార్గాలపై నిఘావంటి చర్యలను ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ---అనుమతులు లేకుండా ఇసుక తవ్వకం లేదా రవాణా చేసే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రజలకు విజ్ఞప్తిఅక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు గమనించిన ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సహకారంతోనే ఇటువంటి అక్రమ కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించగలమని అధికారులు తెలిపారు. మొత్తం మీద, వెల్దుర్తి మండలంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపడంతో అక్రమదారులకు గట్టి హెచ్చరిక జారీ అయినట్లైంది.

# 100 కాల్‌కు వెంటనే స్పందన

## - వృద్ధురాలిని కాపాడిన తూప్రాన్ పోలీసులు

**తూప్రాన్, మార్చి 29:నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

అత్యవసర సేవల పట్ల అప్రమత్తత, వేగవంతమైన స్పందనతో తూప్రాన్ పోలీసులు మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆదివారం సాయంత్రం సుమారు 4:30 గంటల సమయంలో శివ్వంపేట మండలం దంతాన్‌పల్లి గ్రామానికి చెందిన గజేంద్రుల బాలమణి (75) అనే వృద్ధురాలు అనారోగ్య సమస్యలతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు ప్రయత్నించింది. తూప్రాన్ పట్టణంలోని పెద్ద చెరువు వద్ద బతుకమ్మలు వేయు ప్రదేశంలోకి వెళ్లిన ఆమె నీటిలోకి దిగుతుండగా, చెరువు కట్టపై వెళ్తున్న కొంతమంది గమనించి వెంటనే డయల్ 100కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే తూప్రాన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన బ్లూకోట్ పోలీసులు ఎం. రవి, ఎం. మహేష్ (పీసీలు) ఘటనాస్థలానికి చేరుకుని అప్రమత్తంగా వ్యవహరించి వృద్ధురాలిని సురక్షితంగా బయటకు తీసి ప్రాణాపాయం నుంచి కాపాడారు. అనంతరం ఆమెను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తర్వాత వృద్ధురాలి కుమారుడు గజేంద్రుల శంకర్‌ను పిలిపించి, కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. దంతాన్‌పల్లి గ్రామ సర్పంచ్ గజేంద్రుల నర్సింలు సమక్షంలో వృద్ధురాలిని కుటుంబ సభ్యుల వద్దకు సురక్షితంగా పంపించారు. ఈ ఘటనలో తూప్రాన్ పోలీసుల వేగవంతమైన స్పందన, మానవత్వంతో చేసిన సేవపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.





మన నేషనలిస్ట్ వాయిస్
RNI : TGTEL/25/A4284


# కార్మికుల సంక్షేమంపై సింగరేణి నిర్లక్ష్యం

## సీఐటీయూ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.మధు

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 29(నేషనలిస్ట్ వాయిస్):**

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి యాజమాన్యానికి పలుమార్లు విన్నవించినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఇది సరైనది కాదని సీఐటీయూ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.మధు అన్నారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికులతో పాటుగా రాష్ట్రంలో ఉన్న కార్మికులంతా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకుంటే భవిష్యత్ కార్యక్రమాలకి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల విషయంలో స్కీమ్ వర్కర్లు గ్రామ పంచాయితీ బిల్డింగ్ వర్కర్లకు ఎన్నికలముందు ఇచ్చిన హామీలను అమలు చేయమంటే ప్రభుత్వం అరెస్టులుచేసి నిర్బంధం ప్రయత్నగిస్తుందని ఈ నిర్బంధాలు ఆపకపోతే ప్రభుత్వం తగినమూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కనీస వేతనం రూ.26000 చెల్లించాలని బిల్డింగ్ వర్కర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి ప్రైవేటీకరణ విధానాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న వారిని రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టులు చేయడం సిగ్గుచేటని సీఐటీయూ




రాష్ట్ర కార్యదర్శి మధు అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కార్మికులకు ఎటువంటి న్యాయం జరగకపోగా అసలు కాంట్రాక్టు కార్మికుల లేరని ఒక పైసా జీతం పెంచకుండా కాలయాపన చేసిన తెరాస రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర కార్మికులు తగిన గుణపాఠం చెప్పి అధికారం నుండి దించిన సంగతిని గుర్తు చేశారు. హామీలు అమలు చేయకపోతే కార్మిక వర్గ శక్తి ఏమిటో భవిష్యత్తులో నిరూపించాల్సిన పరిస్థితి ఏర్పడే దాకా తెచ్చుకోవద్దని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న స్కీం వర్కర్లు కాంట్రాక్టు కార్మికులు ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసే విధంగా అసెంబ్లీలో తీర్మానము చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె.రమేష్, కోశాధికారి జిలకర పద్మ, జిల్లా ఆఫీస్ బేరర్స్ ఈశం వెంకటమ్మ, అబ్దుల్ నభి, పిట్టల అర్జున్, కె.సత్య, భూక్యా రమేష్, ధనలక్ష్మి, గద్దల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం...

## ఇక్కడి గ్రామాల ప్రజలకు అప్రమత్తత మెలగాలని సూచనలు.

నిజామాబాద్ జిల్లా సిరికొండ రేంజ్ పరిధిలోని జినిగల అటవీ బీట్ ప్రాంతంలో పెద్దపులి సంచారం ఉన్నట్లు అటవీ శాఖ నిర్ధారించింది. ఈ నేపథ్యంలో ఫారెస్ట్ డివిజనల్ అధికారి భవాని శంకర్ ఆదేశాల మేరకు సిరికొండ, కమ్మర్‌పల్లి రేంజ్ అధికారులతో పాటు సిబ్బంది అటవీ ప్రాంతంలో గస్తీ నిర్వహించి పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా రాత్రి సమయంలో, తెల్లవారుజామున, సాయంత్రం తర్వాత అడవిలోకి వెళ్లవద్దని, పశువులను కూడా అడవిలోకి తీసుకెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అటవీ పరిసర ప్రాంతాల్లోని రైతులు తమ పంటల చుట్టూ కరెంట్ తీగలు అమర్చవద్దని హెచ్చరించారు. ఎక్కడైనా పులి దాడి కారణంగా జంతువులు మృతి చెందినట్లయితే వెంటనే అటవీ శాఖకు సమాచారం అందించాలని, నష్టపరిహారం చెల్లించబడుతుందని అధికారులు తెలిపారు.పెద్దపులికి హాని కలిగించే చర్యలు చేయవద్దని, వన్యప్రాణులను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అటవీ శాఖ అధికారి నర్సింగ్ రావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది శక్తి గంగారం, నవీన్, సురేష్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# 30 ఏళ్లుగా కట్టెల పొయ్యి పైనే ఇడ్లీ,దోశ...

## పొగకు అలవాటు అయినాము అంటున్న వెంకట సుబ్బమ్మ....


**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్ :**

కట్టెల పొయ్యి పైన తయారు చేస్తున్న టిఫిన్స్ రుచిగా ఉంటాయని హోటల్ నిర్వాహకురాలు వెంకటసుబ్బమ్మ తెలిపారు. సదాశివపేట లోని పిఎస్ ఎంఎల్ కాలనీ వద్ద గత 30 సంవత్సరాలుగా హోటల్ నిర్వహిస్తున్నామని అన్నారు. మొదట మా అమ్మ హోటల్ నిర్వహించారని అప్పటినుండి కూడా కట్టెల పొయ్యి పైనే ఇడ్లీ దోశ, టిఫిన్ తయారు చేసేవారని వెంకటసుబ్బమ్మ అన్నారు. మా అమ్మగారి తర్వాత హోటల్ నిర్వహణలో గత 20 సంవత్సరాలుగా అదే కట్టెల పొయ్యి పైనే నిర్వహిస్తున్నారని ఆమె అన్నారు. దీనివల్ల పొగ వస్తున్నప్పటికీ అది మాకు అలవాటైపోయిందని ప్రస్తుతము కట్టెల పొయ్యి వలన నాకు ఎలాంటి ఇబ్బంది లేదని అన్నారు. ప్రస్తుత ఈ తరుణంలో ఇంటిలో కానీ హోటల్స్ లో కానీ కట్టెల పొయ్యి వాడాలంటే వారికి పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. మరి ఆనాడు నుండి వాడుతున్న వారి పనితనానికి సెల్యూట్ కొట్టాల్సిందే....



# అనాధాశ్రమంలో అరుదైన వేడుక...

హైదరాబాద్‌లోని నవోదయ అనాథాశ్రమ పాఠశాలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ చీఫ్ రిఫరీ బి. శంకర్ హాజరై, పిల్లలతో కలిసి ఆహారం పంచుతూ వారికి ఆత్మీయతను తన చిన్న కుమారుడు 13వ పుట్టినరోజు సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ మాకుటుంబంలో పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు వంటి శుభకార్యాలను హోటళ్లలో కాకుండా అనాథాశ్రమాలో వృద్ధాశ్రమాల్లో జరుపుకోవడం మా అలవాటని అక్కడి పిల్లలకు, వృద్ధులకు బట్టలు, పండ్లు, భోజనం అందించి వారితో గడిపే ఆనందం వర్ణించలేనిది అని తెలిపారు.



# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలోని తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దివంగత నాయుడు చెన్నారావు ఇంటి వద్ద తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం తెలుగుదేశం పార్టీ అభిమానుల మధ్య కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి మండల టిడిపి అధ్యక్షులు ఎండి వలీపాషా,సీనియర్ టీడీపీ నాయకులు నాయుడు వీరస్వామి బంధం శ్రీనివాసరావు, చిర్రా ధర్మారావు, భోగి సత్యం, వార్డు సభ్యులు ఉయ్యాల లక్ష్మీనారాయణ,సజ్జా అనంత, సయ్యద్ బాజీ, మల్లికార్జున రావు, ప్రసాదు, షేక్ మౌలాలి, నాయుడు సుబ్బారావు, కృష్ణ, చక్కరపు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# ఖబడ్దార్ కౌశిక్ రెడ్డి దళితులంటే ఎందుకు నీకు చిన్న చూపు

## దళిత ఎమ్మెల్యేను అవమానించేలా నీ ప్రవర్తన సిగ్గుచేటు

## ఎమ్మెల్యే పదవికి అనర్హుడు కౌశిక్ రెడ్డి

## కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**హుజురాబాద్, మార్చ్ 29, నేషనలిస్ట్ వాయిస్ :**

దళిత ఎమ్మెల్యేల పట్ల సభ్య సమాజం పట్ల కౌశిక్ రెడ్డి నోరుజారడం పరిపాటి అయ్యిందని, ఇంకోసారి ఇలాంటి చిల్లర చేష్టలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.ఆదివారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు చల్లూరి రాహుల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, దళితుల పట్ల కౌశిక్ రెడ్డి మొదటి నుండి చిన్న చూపు చూస్తున్నాడని,పార్టీలతో సంబంధం లేకుండా అందరూ గౌరవించే నాయకుడు కడియం శ్రీహరి అని. కేసీఆర్ తో సమానమైన రాజకీయ అనుభవం కలిగిన శాసన సభ్యుని పట్ల వీధి రౌడీలాగా వ్యవహరించడం సిగ్గు చేటని. వెంటనే అతని శాసన సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డి బేషరుతుగా క్షమాపణ చెప్పాలని. లేని పక్షంలో క్యాంప్ ఆఫీస్ ముట్టడికి వెనకాడమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ సమ్మన్న, నియోజకవర్గ సీనియర్ నాయకులు సందమల్ల నరేష్, సందమల్ల బాబు, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ చిట్యాల రేవంత్, జనరల్ సెక్రెటరీ కందుల సందీప్, మండల వైస్ ప్రెసిడెంట్ సందీప్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ నాగమణి, కోయల్ కార్ సమన్, కె ఆర్ గౌడ్, రవితేజ, తిరుమల్, అజిత్, కొండ్ర అనిల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలకు గ్రీన్ సిగ్నల్...

**ఏర్గట్ల నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మార్చ్ 29**

నిజామాబాద్ జిల్లా, బాల్కొండ నియోజకవర్గంలో మొక్కజొన్న రైతులకు ఊరట కలిగించేలా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ శాఖ మంత్రి అనుమతితో సోమవారం నుండి జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నాయి.ఈ విషయాన్ని బాల్కొండ కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ, బాల్కొండ నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో రైతులు ఈ సీజన్‌లో మొక్కజొన్న పంటను సాగు చేశారని చెప్పారు. అయితే ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరలకు



పంటను కొనుగోలు చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని తాను స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి విన్నవించుకున్నానని తెలిపారు. రైతుల ఇబ్బందులను అర్థం చేసుకున్న మంత్రి వెంటనే స్పందించి సోమవారం నుండి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలనే ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. దీంతో బాల్కొండ నియోజకవర్గంలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో రైతులకు న్యాయమైన ధర లభించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతుల తరఫున వ్యవసాయ శాఖ మంత్రికి ముత్యాల సునీల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు

# జిల్లా అధ్యక్షున్ని కలిసిన సర్పంచ్లు ఉప సర్పంచ్...

నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డిని కలిసిన మాక్లూర్ మండలానికి చెందిన గ్రామ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# గోవర్ధనగిరిలో పేలుడు పదార్థాల (నాటు బాంబుల) కలకలం.

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ చిన్నంబావి మార్చి 29**

మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో గోవర్ధనగిరి గ్రామానికి చెందిన జంగిడి పశువులను మేడపడానికి వెళ్లిన మేకల శేఖర్, రమణమోని మహేష్ మరియు ఎం.డి చాంద్ భాషా ముగ్గురు కలిసి ఊర చెరువు అలుగు సమీపంలో గోవర్ధనగిరి నుండి గోపాల్ దీన్నే వెళ్లే బాటలో ఒక చెట్టుపై ఏదో కవర్ ఉందని కిందికి తీయడం జరిగింది. తీసిన కవర్లో ఏవో ఉన్నాయని మేకల శేఖర్ బయటికి తీసి పరిశీలిస్తుండగా అది ఒకసారిగా భయంకరమైన పెద్ద శబ్దంతో పేలడం జరిగింది. దానివలన మేకల శేఖర్ ఎడమచేతి చిద్రమై విపరీతమైన రక్తస్రావం కావడం జరిగింది. వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వీపనగండ్ల కి ప్రథమ చికిత్స నిమిత్తం తీసుకువెళ్ళడం జరిగింది. అక్కడి నుండి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వనపర్తికి పంపించారు. అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ హాస్పిటల్ హైదరాబాద్ కి తరలిచ్చినట్టు సమాచారం.



# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి

## వొడితల ప్రణవ్ డిమాండ్

**జమ్మికుంట, మార్చి 29, నేషనలిస్ట్ వాయిస్ :**



దళితుల పట్ల కౌశిక్ రెడ్డి వివక్ష చూపెట్టడం తగదని, నాలుగు దశాబ్దాల పాటు రాజకీయ ప్రస్థానంలో ఉన్న సీనియర్ నాయకుడు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్ల శాసన సభ వేదికగా కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు అసభ్యకరమని,దీనిపై వెంటనే కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. కౌశిక్ రెడ్డి దళితులపై దుర్భాషలాడడం ఇదేం కొత్త కాదని. గతంలో కూడా ఇలాంటి రకమైన ప్రవర్తన కొనసాగించాడని. తాజాగా ఆదివారం అసెంబ్లీ సాక్షిగా కౌశిక్ రెడ్డి సీనియర్ దళిత ఎమ్మెల్యే పట్ల ప్రవర్తించిన తీరు సిగ్గుచేటని, ఇలాంటివి రాజకీయాల్లో మంచివి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు గల్లీలో పరువు తీస్తే తన పిచ్చి వల్ల హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల పరువు అసెంబ్లీ సాక్షిగా తీసాడని మండిపడ్డారు.వెంటనే క్షమాపణ చెప్పాలని. లేని పక్షంలో కౌశిక్ రెడ్డి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.

# స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహణ

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్ :**

సంగారెడ్డి పట్టణంలోని పీఎస్ఆర్ గార్డెన్‌లో వీరేశైవ సమాజం జిల్లా అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక సేవలో భాగంగా స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం విశేషం.ఈ హెల్త్ క్యాంప్‌ను స్టార్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సతీష్ పాటిల్, డాక్టర్ బిందు మేడం ఆధ్వర్యంలో నిర్వహించారు. వైద్య బృందం సుమారు 100 మంది రోగులను పరిశీలించి, అవసరమైన చికిత్స అందించడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేసింది.ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో ఒక మంచి ప్రయత్నంగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.






# విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా మట్టలాదివారం వేడుకలు

**కేసముద్రం మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్:**

కేసముద్రం ఎన్టీఆర్ నగర్లో విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు జరిగాయని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బిషప్ పిల్లి కుమారస్వామి అన్నారు. గుడ్ ఫ్రైడే కు ముందు వచ్చే ఆదివారాన్ని క్రైస్తవులు మట్టలదివారంగా జరుపుకుంటారు.చరిత్రలో ఈ రోజున ఏసుక్రీస్తును ఒక గాడిద పిల్ల మీద బట్టలు వేసి ఏసుక్రీస్తును కూర్చుండబెట్టి దారి పొడుగునా బట్టలను చెట్ల కొమ్మలను పరిచి ఏసుక్రీస్తుకు జయ గీతాలను పాడుతూ యెరూషలేము మందిరములోనికి ఆయనను తీసుకొని వచ్చే సందర్భాన్ని జ్ఞాపకం చేసుకుంటూ క్రైస్తవులందరూ మట్టలాదివారంగా జరుపుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా భక్తులంతా ఏసుక్రీస్తుకు పాటలు పాడి ఆరాధన చేసి ఈత కొమ్మలను చేత పట్టుకొని చిన్నలు పెద్దలు అందరూ ఆరాధన చేశారు. రాజాధిరాజైన ఏసుక్రీస్తు ఒక గాడిద పిల్ల మీద శోభా యాత్రగా రావడానికి ఆయనలోని దీనత్వానికి సూచనగా ఉన్నదని ఆయనను కొనియాడారు. ఏసుక్రీస్తు యొక్క జీవిత చరిత్ర అంతా ప్రవచన సారమని అన్నారు. ఏసుక్రీస్తు తెలియజేసిన ఏ మాట కూడా వృధాగా పోదని అది తప్పకుండా నెరవేరుతుందని అందుకని ఆయన వర్తమాన భూత భవిష్యత్ కాలంలో ఉన్నవాడని ఆయనను ఆరాధించారు.ఈ కార్యక్రమంలో దైవ సేవకురాలు పిల్లి సరిత,పిల్లి భరత్ భూషణ్,డోలి రాములు,సుగుణ,దాసరి ఏకాంబరం,దాసరి ప్రశాంత్, పెద్దపల్లి కళ్యాణ్ కుమార్, పిల్లి మాధురి,చేతి సౌజన్య, చేతి స్వాతి,పిల్లి పావని,పూస పద్మ,పూస నవ్య,చేతి అర్చన,ఆశ్రయ,దాసరి భవాని లకావత్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.




# దగడపల్లి ప్రాథమిక పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన ఏపీఓ ధనుంజయ రాజు

## "ఉల్లాస్ -- అమ్మకు అక్షరమాల" కార్యక్రమం విజయవంతం

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ చిన్నంబావి, మార్చి29**

వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం దగడపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన "ఉల్లాస్ -- అమ్మకు అక్షరమాల" పరీక్షా కేంద్రాన్ని ఏపీఓ ధనుంజయ రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ, హాజరు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకుని అధికారులు అవసరమైన సూచనలు చేశారు. మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ, సెర్ప్, మెప్మా, జిల్లా విద్యాశాఖల సంయుక్త భాగస్వామ్యంతో మండలంలోని గ్రామాల్లో పరీక్షలు నిర్వహించగా, అభ్యాసకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ఏపీఓ ధనుంజయ రాజు మాట్లాడుతూ, మండలంలో వివిధ గ్రామాలలో మహిళలు వయస్సుతో సంబంధం లేకుండా విద్యను అభ్యసించడం ద్వారా స్వయం అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. ప్రతి మహిళా విద్య ద్వారా అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో, ఫీల్డ్ అసిస్టెంట్ భారతి, బుక్కీ పర్ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.



# పాల్వంచలో నిబంధనలకు తూట్లు..!

- "కన్వెన్షన్ హాల్స్" కమర్షియల్ వైపు-ఫైర్ సేఫ్టీ ఉండదు..కార్ పార్కింగ్ కనిపించదు
- పైగా ముందు వ్యాపార దుకాణాలు.. సర్వం మాయ-పాల్వంచ మున్సిపల్ ఆదాయానికి గండి
- అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శల పర్వం






**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 29(నేషనలిస్ట్ వాయిస్):**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ డివిజన్ లో కొన్ని ప్రాంతాలలో కన్వెన్షన్ హాల్స్ నిర్మాణాలు మాయాజాలంగా మారాయి. ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే నిర్మాణాలు జరుపుతూ దర్జాగా వ్యాపారం కొనసాగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కన్వెన్షన్ హాల్స్ నిర్మాణాలు చేసుకుంటే ఫైర్ సేఫ్టీతో పాటు ఇతర అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ ఇవేమీ లేకుండానే కొందరు నిర్మాణాలు జరుపుతూ నిబంధనలను గాలికి వదిలేస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇష్టారాజ్యంగా ఫంక్షన్ హాల్స్ నిర్మాణం చేసుకోవడంతో పాటు ముందు భాగంలో షాపింగ్ కాంప్లెక్స్ సైతం ఏర్పాటు చేసుకొని కమర్షియల్ వ్యాపారం చేస్తూ హుషారుగా దోచుకుంటున్నారని అసహనం వ్యక్తపరుస్తున్నారు. కొందరి అధికారుల నిర్లక్ష్యం వల్ల పాల్వంచ మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని ఏరియాలో జనసంచారం ఇండ్ల మధ్యనే కన్వెన్షన్ హాల్స్ నిర్మాణం చేస్తూ పక్కనే ఉన్న నివాస గృహాల కుటుంబాలకు ఇబ్బందికరంగా మారుతుందని స్థానికులు కన్నెర్ర చేస్తున్నారు. ఖచ్చితమైన నిబంధనలను పాటిస్తూ ఫంక్షన్ హాల్స్ నిర్మాణం చేసుకుంటే కొత్తగూడెం పాల్వంచ కార్పొరేషన్ కు ఆదాయం రావడంతో పాటు డివిజన్లు సైతం అభివృద్ధిలో ముందు ఉంటాయని పలువురు సూచిస్తున్నారు.

**ఈ కన్వెన్షన్ హాల్ కు అనుమతులు ఉన్నాయా...?**

పాల్వంచ మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే నిర్మాణం పూర్తి చేసుకున్న ఒక కన్వెన్షన్ హాల్ కు అనుమతులు ఉన్నాయా..? లేవా..? అనే సందేహం కలుగుతుంది. గతంలో నిబంధనలకు విరుద్ధంగా ఈ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు మొదలు పెడితే పలువురు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లుగా ప్రచారం సైతం ఉంది. ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులు నిర్మాణ పనులు అడ్డుకున్నట్లు కూడా సర్వత్ర చర్చ జరగడం గమనార్హం. కన్వెన్షన్ హాలుకు ఫైర్ సేఫ్టీ లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా కన్వెన్షన్ హాలుకు కార్ పార్కింగ్ చేసుకునే సౌకర్యం కూడా లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా ఇదే కన్వెన్షన్ హాల్ ముందు భాగంలో వ్యాపార సముదాయాల నిర్మాణం చేసినట్లు ప్రజలు చెబుతున్నారు. ఈ కన్వెన్షన్ హాల్ పూర్తిగా కమర్షియల్ గా ఉన్నట్లు కనబడుతుందని కొంతమంది రాజకీయ నాయకులు బహిరంగంగా చర్చించుకోవడం విమర్శలకు తావిస్తోంది. ఏది ఏమైనప్పటికీ కన్వెన్షన్ హాల్ పై వెల్లువెత్తుతున్న ఆరోపణలను దృష్టిలో పెట్టుకొని పాల్వంచ డివిజన్ మున్సిపల్ అధికారులు విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని సామాజిక వర్గాన్ని చెందిన కొందరు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా సోమవారం జరిగే పాలకవర్గ సమావేశంలో నిబంధనలకు విరుద్ధంగా కన్వెన్షన్ హాల్ నిర్మాణం జరిగినట్లుగా వస్తున్న ఆరోపణలపై పలువురు కార్పొరేటర్లు మాట్లాడే అవకాశం ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుండడం గమనార్హం.

# జాతీయ మెగా లోక్-అదాలత్‌లో అపూర్వ స్పందన

## -- 4868 కేసుల్లో విజయవంతంగా రాజీ..

సైబర్ నేరగాళ్ల చేతిలో కోల్పోయిన రూ: 1.42 కోట్లు తిరిగి బాధితులకు అందేలా కోర్ట్ ఆదేశాలు..లి

అద్భుత సమన్వయం, అంకితభావంతో లోక్-అదాలత్‌ను సక్సెస్ చేసిన జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందిపై ఎస్పీ ప్రశంసలు.

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్ :**

జాతీయ మెగా లోక్-అదాలత్ ను ఉద్దేశించి జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న, రాజీ పడటానికి అవకాశం ఉన్నటువంటి 717 -- ఐపిసి కేసులలో ఇరు వర్గాలను రాజీ కుదిరచడం జరిగిందని,2722- ఇ-పెట్టి, 1429 - డిడి కేసులలో అడ్మిషన్/ జరిమాజన విధించడం జరిగింది.సైబర్ నేరాలకు సంభందించి జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన 73 సైబర్ క్రైమ్ కేసులలో రూ: 1.32 కోట్లు, ఎఫ్ఐఆర్ లేకుండా 88 కేసులలో 10.83 లక్షల రూపాయలను తిరిగి సైబర్ బాధితులకు ఇప్పించేందుకు కోర్ట్ నుండి అనుమతి పొందడం జరిగిందని అన్నారు.జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ.. క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. రాజీ మార్గమే రాజా మార్గం అని, రాజీ పడటం ద్వారా ఇరువర్గాలు సమఉజ్జులు ఉంటారని, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులల్లో ఇరు వర్గాలు రాజీపడవచ్చు అన్నారు. ప్రత్యేక ఘటన : 2021లో సంగారెడ్డి మహిళా పోలీస్ స్టేషన్‌లో నమోదైన వరకట్న వేధింపుల కేసులో భార్యాభర్తల మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించి, ఐదేళ్లుగా కొనసాగుతున్న సమస్యకు జాతీయ లోక్-అదాలత్ ద్వారా ముగింపు పలికారు. మురళి--శ్రీలేఖ దంపతులను మళ్లీ ఏకం చేసి కుటుంబాన్ని కలిపారు. ఈ సందర్భంగా వారు సంగారెడ్డి జిల్లా పోలీసులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా పోలీసుల అత్యుత్తమ పనితీరును కొనియాడుతూ, ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడంలో చూపిన కట్టుబాటు, సమన్వయం, సేవా భావం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇలాంటి అద్భుతమైన ప్రదర్శనతో జిల్లా పోలీస్ శాఖ ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరిచిందని ఎస్పీ గర్వంగా తెలిపారు.జాతీయ లోక్-అదాలత్ ను విజయవంతం చేసిన అధికారులు పి.పి లు, వర్టికల్ డిఎస్పీ సురేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రమేష్, డి 4జ- డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రవి, లైజనింగ్ అధికారి కె.సత్యనారాయణ ఎస్ఐ, కోర్ట్ డ్యూటీ అధికాలు, సైబర్ సెల్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.



# వీర శైవ లింగాయత్ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

## బసవ భవనం నిర్మాణానికి నా వంతు కృషి:

## ఎంపీ రఘునందన్ రావు

**సంగారెడ్డి నేషనలిస్ట్ వాయిస్ మార్చి 29**

సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లిలో ఆదివారం నిర్వహించిన వీరశైవ లింగాయత్ సమాజం సమావేశం రాజకీయ, సామాజిక ప్రాధాన్యతను సంతరించుకుంది. పీఎస్ఆర్ గార్డెన్ వేదికగా జిల్లా అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలు అధ్యక్షతన, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరై సమాజ సమస్యలపై స్పందించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, వీరశైవ లింగాయత్ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. సమాజ అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా బసవ భవనం నిర్మాణానికి సంబంధించి మరో ఎంపీ సురేష్ షెట్కార్‌తో కలిసి సహకారం అందిస్తానని తెలిపారు.సమాజ ఐక్యతే అభివృద్ధికి మూలమని పేర్కొంటూ, అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. శైవ సంప్రదాయాలకు ప్రతీక అయిన బసవేశ్వరుడు చూపిన మార్గంలో నడవాలని సూచించారు.కంది మండలంలోని కాశీపూర్ గ్రామంలో భవన నిర్మాణానికి కేటాయించిన భూమిపై కూడా ఎంపీ స్పష్టత ఇచ్చారు. భూమికి సంబంధించిన లీగల్ అంశాలు సక్రమంగా ఉంటే, అన్ని విషయాలను తానే చూసుకుంటానని, ఎట్టి పరిస్థితుల్లోనూ భవన నిర్మాణం పూర్తి చేయించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన ఈ సమావేశంలో మహిళల



భాగస్వామ్యం విశేషంగా కనిపించింది. మహిళల పాత్రను గుర్తించడంతో పాటు వారి సమస్యలపై కూడా చర్చించారు. సమాజ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.మొత్తంగా, ఈ సమావేశం వీరశైవ లింగాయత్ సమాజ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే దిశగా కీలకంగా నిలిచింది. ఎంపీ ఇచ్చిన హామీలు సమాజంలో కొత్త ఆశలను రేకెత్తించాయి.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు మరెల్లి అడవప్ప, వెన్న చక్రేశ్వర్, అశోక్, మహిళా విభాగానికి చెందిన అరుణ, శారద, కోశాధికారి సంతోష్ పాటిల్, అణిశెట్టి జయప్రకాష్, జిల్లా అధికార ప్రతినిధి శరత్ బాబు, మీడియా ఇన్‌చార్జ్ మల్లేశం, మండల తాలూకా అధ్యక్షులు శివకుమార్, నాగేశ్వర్, సతీష్ పాటిల్, మాటూరి సంతోష్, ప్రసాది రవిశంకర్, నవీన్, మహిళా సర్పంచులు, కౌన్సిలర్లు మరియు వీరశైవ సమాజ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్-అదాలత్‌లో అపూర్వ స్పందన

## -- 4868 కేసుల్లో విజయవంతంగా రాజీ

**సంగారెడ్డి జిల్లా నేషనలిస్ట్ వాయిస్.తేది: 29.03.2026,**

సైబర్ నేరగాళ్ల చేతిలో కోల్పోయిన రూ: 1.42 కోట్లు తిరిగి బాధితులకు అందేలా కోర్ట్ ఆదేశాలు.అద్భుత సమన్వయం, అంకితభావంతో లోక్-అదాలత్‌ను సక్సెస్ చేసిన జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందిపై ఎస్పీ ప్రశంసలు.సంగారెడ్డి జిల్లా సురక్ష జాతీయ మెగా లోక్-అదాలత్ ను ఉద్దేశించి జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న, రాజీ పడటానికి అవకాశం ఉన్నటువంటి 717 -- ఐపిసి కేసులలో ఇరు వర్గాలను రాజీ కుదిరచడం జరిగిందని,2722- ఇ-పెట్టి, 1429 - డిడి కేసులలో అడ్మిషన్/ జరిమాజన విధించడం జరిగింది.సైబర్ నేరాలకు సంభందించి జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన 73 సైబర్ క్రైమ్ కేసులలో రూ: 1.32 కోట్లు, ఎఫ్ఐఆర్ లేకుండా 88 కేసులలో 10.83 లక్షల రూపాయలను తిరిగి సైబర్ బాధితులకు ఇప్పించేందుకు కోర్ట్ నుండి అనుమతి పొందడం జరిగిందని అన్నారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ.. క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. రాజీ మార్గమే రాజా మార్గం అని, రాజీ పడటం ద్వారా ఇరువర్గాలు సమఉజ్జులు ఉంటారని, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులల్లో ఇరు వర్గాలు రాజీపడవచ్చు అన్నారు. ప్రత్యేక ఘటన : 2021లో సంగారెడ్డి మహిళా పోలీస్ స్టేషన్‌లో నమోదైన వరకట్న వేధింపుల కేసులో భార్యాభర్తల మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించి, ఐదేళ్లుగా కొనసాగుతున్న సమస్యకు జాతీయ లోక్-అదాలత్ ద్వారా ముగింపు పలికారు. మురళి--శ్రీలేఖ దంపతులను మళ్లీ ఏకం చేసి కుటుంబాన్ని కలిపారు. ఈ సందర్భంగా వారు సంగారెడ్డి జిల్లా పోలీసులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా పోలీసుల అత్యుత్తమ పనితీరును కొనియాడుతూ, ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడంలో చూపిన కట్టుబాటు, సమన్వయం, సేవా భావం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇలాంటి అద్భుతమైన ప్రదర్శనతో జిల్లా పోలీస్ శాఖ ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరిచిందని ఎస్పీ గర్వంగా తెలిపారు.జాతీయ లోక్-అదాలత్ ను విజయవంతం చేసిన అధికారులు పి.పి లు, వర్టికల్ డిఎస్పీ సురేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రమేష్, ఐ4జ- డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రవి, లైజనింగ్ అధికారి కె.సత్యనారాయణ ఎస్ఐ, కోర్ట్ డ్యూటీ అధికాలు, సైబర్ సెల్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పాల్గొన్న టిడిపి నాయకులు

**మెదక్ జిల్లా,ప్రతినిధి,మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్:**

44 వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ రోజు సంగారెడ్డి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మెదక్ పార్లమెంట్ టిడిపి కన్వీనర్ ఇల్లేందుల రమేష్ మహనీయులు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం జిల్లా పరిషత్ ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మరియు సంగారెడ్డి ఇ రోడ్డు లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇల్లేందుల రమేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావము ఒక సంచలనం అని బడుగు బలహీన వర్గాల జీవితాలను లో గణనీయమైన మార్పులు తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని మహనీయులు ఎన్టీఆర్ గారు పార్టీ పెట్టి 44 సంవత్సరాలు అయిన పార్టీ చెక్కు చెదరలేదని పార్టీ పెట్టిన 9 నెలల కాలంలో నే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోకి అధికారం లోకి వచ్చి పేదలకు ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమం లు చేపట్టిన ఘనత తెలుగుదేశం పార్టీ ది అని ఈ సందర్భంగా తెలిపారు. మరియు ముఖ్యంగా తెలంగాణ ను అభివృద్ధి పదంలో నడిపిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఎన్టీఆర్, ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు శీ తెలంగాణ ను అగ్రగామిగా నిలబెట్టారాని అ తరువాత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు గూడా ఎన్ని ప్రతిష్టత్మాక ప్రాజెక్ట్ లు తీసుకువచ్చి ఎన్నో లక్షల మంది యువత కు ఉపాధి కల్పించి వాళ్ళ జీవితాలలో ఘననీయమైన మార్పులు తీసుకువచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ చేర్మెన్ అర్. శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ



దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత నే తెలంగాణ లో పటేల్, పట్వారీ వ్యవస్థ ను రూపుమాపి బడుగు బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం పదవులు తీసుకువచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యంగా హైదరాబాద్ డెవలప్ మెంట్ లో తెలుగుదేశం పార్టీ ముద్ర బలంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ టిడిపి కన్వీనర్ ఇల్లేందుల రమేష్ మాజీ జిల్లా పరిషత్ చేర్మెన్ అర్. శ్రీనివాస్ గౌడ్ పార్లమెంట్ ఆడహాక్ కమిటీ సభ్యులు బందెన్న గౌడ్ గారు,ప్రకాష్ , నాగేంద్ర గౌడ్ (నాని ) సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు గౌరవ శ్రీ రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ అన్నగారి ఆదేశాల మేరకు

**8ఇంక్లైన్ కాలనీ మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్**

రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే భారత రాష్ట్ర సమితి నాయకులు కౌశిక హరి , వ్యాల హరీష్ రెడ్డి గౌరవ శాసనసభ్యులు బురదజల్లే ప్రయత్నం చేశారు అని .. ఇరికి మహేష్ జిల్లా ఉపాధ్యక్షుడు యువజన కాంగ్రెస్ పెద్దపల్లి ఎలెక్టెడ్. ప్రజల ఓట్లతో గెలిచిన కార్పోరేటర్ ఎదుగుదలను చూసి ఓర్వలేకే చిన్న విషయాన్ని కార్పొరేటర్ పై బురదజల్లే ప్రయత్నం చేశారని చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని మేము ప్రజలకు జవాబు దారి మని టిఆర్ఎస్ పార్టీకి కాదని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. సుమారు 1000 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు నియోజకవర్గంలో రెండు మండలాల్లో పాలకుర్తి, అంతర్గాం ఇందిరమ్మ ఇళ్ల, రేషన్ కార్డులు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్ గృహజ్యోతికి జరుగుతున్నాయని అదే విధంగా ఆరు గ్యారెంటీ అమలులో రామగుండం నియోజకవర్గం ముందుందని అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్ష పార్టీ నాయకుల విమర్శలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ఇట్టి కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మోతుకూ అవినాష్, డివిజన్ అధ్యక్షుడు మార్క రాజు, బండ్ల రమేష్ రెడ్డి, మారం కుమార్, మారుపాక ఓదెలు, బూర్ల సంపత్, నాగవెల్లి శంకర్, ఊదరి నరేష్, ఊదర అశోక్, మైనింగ్ మహేష్, ఏసు, బాధ పోశం, చేతన్, నరేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# "జాతీయ లోక్ అదాలత్‌లో 3,416 కేసుల పరిష్కారం

## -- సైబర్ బాధితులకు ?42,97,445/- నగదు తిరిగి అందజేసిన మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులు"

**మహబూబ్ నగర్ నేషనలిస్ట్ వాయిస్ మార్చి 29**



మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో పెండింగ్ కేసుల పరిష్కారంలో విశేష ఫలితాలు సాధించబడినట్లు జిల్లా ఎస్పీ డి.జానకి, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ కోర్టుల పరిధిలో ఉన్న మొత్తం 3,416 కేసులు పరిష్కరించబడినట్లు పేర్కొన్నారు. వాటిలో:ఐపీసీ (ఖాజ) కేసులు -- 524 డీడీ (ఱఱ) కేసులు -- 794 ఈపెట్టీ (వ-ాావ్ఎ) కేసులు -- 1,979 సైబర్ క్రైమ్ కేసులు -- 119 ఈ కేసుల పరిష్కారంతో బాధితులకు తక్షణ న్యాయం అందించడంతో పాటు, కోర్టులపై ఉన్న భారం కూడా తగ్గినట్లు ఎస్పీ వెల్లడించారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా వివాదాలను స్నేహపూర్వకంగా, వేగవంతంగా పరిష్కరించుకోవడం వల్ల ప్రజలకు సమయం, ధనం ఆదా అవుతుందని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలు ఈ విధమైన అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ విజయవంతమైన కార్యక్రమానికి సహకరించిన న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు, సిబ్బంది మరియు సంబంధిత శాఖలందరికీ జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖప్రజా భద్రత -- పోలీసు బాధ్యత

# ఏప్రిల్ 6లోపు దరఖాస్తు చేసుకోండి

## -- జర్నలిస్టులకు అక్రెడిటేషన్ గడువు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో,మార్చి 28, నేషనలిస్ట్ వాయిస్**



తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులు అక్రెడిటేషన్ కార్డుల కోసం ఏప్రిల్ 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ప్రియాంక సూచించారు. ఈ మేరకు ఆమె విడుదల చేసిన ప్రకటనలో పలు కీలక సూచనలు చేశారు. జర్నలిస్టులు తమ యాజమాన్యాల నుంచి సిఫార్సు లేఖతో పాటు అవసరమైన పేపర్ కటింగులు, విద్యార్హతల సర్టిఫికెట్లు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఇండిపెండెంట్ జర్నలిస్టులు అయితే, తాము సంబంధిత పత్రికలకు వార్తలు అందించినట్లు ఎడిటర్ ధృవీకరణ పత్రంతో పాటు కటింగులు జతచేయాలని పేర్కొన్నారు. అదనంగా, దరఖాస్తుదారులు తాము ఇతర వృత్తుల్లో (సొసైటీ చైర్మన్, డైరెక్టర్, ప్రభుత్వ ఉద్యోగి, న్యాయవాది, సర్పంచ్ తదితర పదవుల్లో) లేరని స్వీయ ప్రకటన (ాావశ్రీట ఱవఒశ్రీఖతీఖ్ఱశీఅ) ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తును ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయడంతో పాటు హార్డ్ కాపీని సంబంధిత డిపిఆర్ఓ కార్యాలయాలకు సమర్పించాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన వారికే అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. తప్పుడు సమాచారం ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే రాష్ట్ర అక్రెడిటేషన్ కమిటీ రెండు సార్లు సమావేశమై జీఓ అమలు, విధివిధానాలపై చర్చించిందని, అందరికీ సమాన అవకాశాలు కల్పించేలా ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. అందిన దరఖాస్తులను సమీక్షిస్తూ అర్హత ప్రమాణాలు పూర్తి చేసిన వారికి కార్డులు జారీ చేసే చర్యలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు.

# ట్రాన్స్కో డి ఈ కార్యాలయంలో స్వచ్ఛభారత్

## స్వచ్ఛ భారత్ సేవలు అభినందనీయం - డి ఈ రఘు

**ఆర్మూర్, నేషనలిస్ట్ వాయిస్, మార్చి 29 :-**

ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ కార్యక్రమాలు అభినందనీయమని ట్రాన్స్కో డీఈ రఘు అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని జిరాయత్ నగర్ లో గల ట్రాన్స్కో డీఈ కార్యాలయంలో ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఆదివారం ఒక గంట నినాదంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ట్రాన్స్కో డీఈ కార్యలయంలో పెరిగిన పిచ్చి మొక్కలు, చెత్త చెదారాన్ని తొలగించారు. స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకె శ్రీనివాస్ మాట్లాడుతూ 48 వారాలుగా ఈ స్వచ్ఛ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ట్రాన్స్కో కార్యాలయంలో నిర్వహించిన ఈ స్వచ్ఛ కార్యక్రమంలో ట్రాన్స్కో సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారన్నారు. ఇటువంటి స్వచ్ఛ కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో ఏడీఈ కృష్ణ, ట్రాన్స్కో సిబ్బంది సంతోష్, లింగం, గంగాధర్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు సుంకె నిశాంత్, బొగడమీది ప్రశాంత్, వేదశ్రీ రాజ్ కుమార్, జంగిడి బోజన్న, బాశెట్టి పెద్ద గంగారాం, బట్టు సుమన్, కుతాడి ఎల్లయ్య, రాహుల్ రాజ్, గణేష్, కృషి వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



# సోమవారం నుంచి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ప్రారంభం

## నిజామాబాద్ జిల్లా: జిల్లాలో మొక్కజొన్న రైతులకు ఊరట కలిగించే కీలక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ మార్చి 29,**



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రిని ఆదేశించినట్లు కాంగ్రెస్ పార్టీ బాల్కొండ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ తెలిపారు. బాల్కొండ నియోజకవర్గంలో అధిక సంఖ్యలో రైతులు ఏసంగి మొక్కజొన్న పంటను సాగు చేసినప్పటికీ, ప్రైవేటు వ్యాపారులు తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఈ సమస్యపై ఆయన స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి రైతుల ఇబ్బందులను వివరించి,కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని విన్నవించారు. రైతుల సమస్యలను సానుకూలంగా స్వీకరించిన మంత్రి, వెంటనే స్పందించి సోమవారం నుంచే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక

**జమ్మికుంట, మార్చి 29, నేషనలిస్ట్ వాయిస్ :**



ఈ నెల 8న ఎల్బి స్టేడియం హైదరాబాద్ లో జరిగిన మహిళల హ్యాండ్ బాల్ సెలెక్షన్స్ లో అత్యంత ప్రతిభ కనబరచి మొగిలి శృతి జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ మహిళల పోటీలకు ఎంపికైనట్లు హ్యాండ్ బాల్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వడ్లూరి రాజేందర్, జిట్టవేణి శ్రీను తెలిపారు. ప్రస్తుతం శృతి హైదరాబాద్ లోని గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ లో బి.పిఈడి చదువుతున్నారు. ఈ పోటీలు నేటి నుండి ఏప్రిల్ 3 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బారెల్లి లో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ మహిళల పోటీలలో పాల్గొంటారు. ఎంపిక పట్ల అసోసియేషన్ బాధ్యులు ట్రెజరర్ కలిగేటి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి జెట్టిపల్లి అశోక్, ఇతరవేణి శ్రీనివాస్, మామిడి కుమార్, పి.ఈ.టి.ఏ అధ్యక్ష, కార్యదర్శులు బాబు శ్రీనివాస్, ఆడెపు శ్రీనివాస్ సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు సంపత్ రావు, కొమురోజు కృష్ణ, అంతడ్పుల శ్రీనివాస్, అనూప్, వీరుపాల్, రాజకుమార్, మహేష్, సంతోష్ లు అభినందించారు.

# స్వయం సహాయ సంఘాలకు ఉల్లాస్ అమ్మకు అక్షరమాల

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్ :**

కంది మండలం లో ఉల్లాస్ అమ్మకు అక్షరామల ఉల్లాస్ పరీక్ష కు హాజరు అవుతున్న స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ రోజు25 సెంటర్స్ లో 600 మంది ఈ అవకాశం ఉపయోగించుకొని ఉల్లాసం, పరీక్ష ఉత్తిర్ణులు అవుతున్నరు. ఈసందర్భంగా జిల్లా కో ఆర్డినేటర్ వెంకటస్వామి ఏపీఎం శివలక్ష్మి మాట్లాడుతూ ఈ పరీక్ష ఇంతటితో అయిపోదు ఇంకా ఎస్ఎస్సి, ఎక్సమ్ రాయటానికి అర్హత కల్పిస్తారు, వీరికి సర్టిఫికెట్స్ కూడా ఇస్తారు,అందరు సభ్యులు చదువుకోవాలి అని చెప్పటం జరిగింది. సీసీ సంతోష,శశికళ కాంతమ్మ పాల్గొన్నారు



# ముష్టిబండ గ్రామంలో ఉల్లాస్--నవభారత్ సాక్షరత కార్యక్రమం విజయవంతం

**దమ్మపేట , మార్చి 29, నేషనలిస్ట్ వాయిస్.**

ముష్టిబండ గ్రామపంచాయతీలో ఉల్లాస్--నవభారత్ సాక్షరత కార్యక్రమం మరియు మూల్యాంకన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ సిద్దిన రాధ చలపతిరావు, ఉప సర్పంచ్ కోనేశ్వరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజల్లో విద్యపై అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన సాక్షరత కార్యక్రమాల ప్రాముఖ్యతను నిర్వాహకులు వివరించారు. ముఖ్యంగా నిరక్షరాస్యత నిర్మూలన, ప్రతి ఒక్కరూ చదవడం--రాయడం నేర్చుకోవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. కార్యక్రమంలో ఐకెపి సీసీ అపర్ణ, ప్రధాన కార్యదర్శి జెపి, నరసింహారావు తదితరులు పాల్గొని, సాక్షరత కార్యక్రమాల అమలు విధానం, గ్రామస్థుల భాగస్వామ్యం, సాధించిన పురోగతిపై సమీక్ష నిర్వహించారు. అలాగే నిర్వహించిన మూల్యాంకన కార్యక్రమంలో గ్రామంలోని లబ్ధిదారుల చదువు సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సిద్దిన రాధ చలపతిరావు మాట్లాడుతూ గ్రామాన్ని పూర్తిస్థాయి సాక్షర గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఉప సర్పంచ్ కోనేశ్వరావు కూడా గ్రామ ప్రజలను ప్రోత్సహిస్తూ సాక్షరత ద్వారా వ్యక్తిగత, సామాజిక అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# తెలుగుదేశం పార్టీ 44ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా

**(శ్రీశైలం నియోజకవర్గం నేషనలిస్ట్ వాయిస్ మార్చ్ 29)**

మహానంది మండలం మహానంది గ్రామంలో శ్రీశైలం శాసనసభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నఆదేశాల మేరకు 29/3/2026 న తెలుగుదేశం పార్టీ 44ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహానంది గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ను ఎవరు వేయడం జరిగింది తెలుగుదేశం పార్టీ స్థాపించిన కీర్తిశేషులు శ్రీ నందమూరి రామారావు ఎన్నో మంచి పనులు రెండు రూపాయల కిలో బియ్యం తెలుగు గంగ కాలువను నిర్మించి ఎన్నో బీడు భూములను సాగు భూములు గా తయారు చేశారు తెలుగు గంగ కాలువకు నీరు వచ్చేలా చేసి ఇలా ఎన్నో చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి అని వివరించడం ఈ కార్యక్రమంలో మహానంది గ్రామం నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది మరియు స్వర్గీయ ఎన్టీఆర్ కి పూలమాలలు వేయడం జరిగింది



# జాతీయ లోక్ అదాలత్‌లో 11,193 కేసుల పరిష్కారం

**నేషనలిస్ట్ వాయిస్ మార్చి 29**



సిద్ధిపేట పోలీసు శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో పెండింగ్ కేసుల పరిష్కారంలో విశేష ఫలితాలు సాధించబడినట్లు పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ కోర్టుల పరిధిలో ఉన్న మొత్తం 11,193 కేసులు పరిష్కరించబడినట్లు పేర్కొన్నారు. వాటిలో:
ఐపీసీ (ఖాజ) కేసులు -- 733 డీడీ (ఱఱ) కేసులు -- 7995 ఈపెట్టీ (వ-ాావ్ఎ) కేసులు -- 2465 ఈ కేసుల పరిష్కారంతో బాధితులకు తక్షణ న్యాయం అందించడంతో పాటు, కోర్టులపై ఉన్న భారం కూడా తగ్గినట్లు సిపి వెల్లడించారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా వివాదాలను స్నేహపూర్వకంగా, వేగవంతంగా పరిష్కరించుకోవడం వల్ల ప్రజలకు సమయం, ధనం ఆదా అవుతుందని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలు ఈ విధమైన అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో తెలంగాణలోని అన్ని జిల్లాల కంటే సిద్ధిపేట జిల్లా అత్యధిక సంఖ్యలో కేసుల పరిష్కారాలను నమోదు చేసి అగ్రస్థానంలో నిలిచిందని,ఈ విజయవంతమైన కార్యక్రమానికి సహకరించిన న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు, సిబ్బంది మరియు సంబంధిత శాఖలందరికీ సిపి అభినందనలు తెలిపారు.

# గోదావరిఖని సీఎం పీఎఫ్ ఆఫీస్ కాలనీ దుస్థితిని పట్టించుకోని యాజమాన్యం

గేట్లు విరిగిపోయిన ప్రహరీ గోడలు కూలిపోతున్న

సివిల్ డిపార్ట్మెంట్కు కనిపించడం లేదా

ఒకప్పుడు ఎంతో సెక్యూరిటీతో ఉండే ఈ కాలనీ ఇప్పుడు

ఎందుకిలా అధ్వానంగా మారింది

ఎన్ని విజ్ఞాపనలు చేసిన చెత్తబుట్టికే పరిమితం అవుతుంది

ఆర్ జీవన్ సివిల్ డిపార్ట్మెంట్ అధికారులకు ఎందుకింత నిర్లక్ష్యం

సూటిగా ప్రశ్నిస్తున్న హెచ్ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఖయ్యూం

**గోదావరిఖని మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్**

దేవుడు కరుణించి నా కరుణించని పూజారి! అన్నట్టు ఉంది సివిల్ డిపార్ట్మెంట్ ఆర్జీవన్ పరిస్థితి, గోదావరిఖని ఐబి కాలనీలో సీ.ఎం. పి.ఎఫ్ ఆఫీస్ ఉన్న ప్రాంతంలో రెండు మిలీనియం సి టైప్ క్వార్టర్లు సింగరేణి సూపర్వైజర్ల కోసము అలాట్మెంట్ చేయడం జరిగినది. ఆ బ్లాక్ లో దరిదాపుగా ఏ వన్ గ్రేడ్ కు సంబంధించిన కార్మికులు నివాసము ఉంటున్నారు, అందులో ఫిఫ్త్ బ్లాక్ కు సంబంధించిన ఎంట్రన్స్ గేటు విరిగిపోవడం జరిగినది అలాగే ఎంట్రెన్స్ ప్రాంతంలో సిమెంట్ తో చేసిన ర్యాంపు డామేజ్ కావడం జరిగినది, ప్రహరీ గోడకు క్రాకులు వచ్చి పడిపోయే పరిస్థితుల్లో ఉన్నది చిన్నచిన్న పిల్లలు ఈ ప్రహరీ గోడ ప్రక్కన ఆడుకుంటున్నారు, ఏ సమయంలో ఏమి జరుగుతుందో అని బ్లాకు లోని కార్మికులు భయపడుతున్నారు. బ్లాక్ లో ఉన్న సీనియర్ కార్మికు లు కలిసి సంతకాల సేకరణ చేసి, ఎస్ ఓ టు జి ఎం సంతకాలు చేపి న అప్లికేషను, సివిల్ డిపార్ట్మెంట్ అధికారికి ఇవ్వడము జరిగినది. ఈ విధముగా రెండుసార్లు ఇచ్చినా కూడా, గత ఆరు నెలలుగా ఈ ప్రక్రియ సాగినా కూడా ఇంతవరకు పని జరగలేదు. గేటు లేకపోవడం వలన కుక్కలు, పందులు క్యారిడార్ లో తమ ఇష్ట రాజ్యముగా తిరుగుతూ ఇబ్బందికి గురి చేయడం జరుగుతున్నది. కావున ఇప్పటికైనా సివిల్ డిపార్ట్మెంట్ మేలుకొని, 5 వ బ్లాక్ లో ఉన్నటు వంటి గేటును రిపేరు చేయవలసినదిగా కోరుతున్నారు, సింగరేణిలో పనిచేసే కార్మికులకు ఒక న్యాయము, బయట డిపార్ట్మెంట్ వాళ్లకు ఒక న్యాయమా! బయట ఉన్న డిపార్ట్మెంట్ వాళ్లకు వెంటనే పనులు జరుగుతున్నాయి, కానీ సింగరేణిలో పనిచేసిన కార్మికులకు మాత్రమే న్యాయం జరుగుతలేదు, సివిల్ డిపార్ట్మెంట్ వెంటనే స్పందించి 5వ బ్లాక్ లో ఉన్నటువంటి గేటును వెంటనే రిపేరు చూపించి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న ప్రహరీ గోడను రిపేర్లు చేయించి తగిన రక్షణ కల్పించాలని హెచ్ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఖయ్యూం కోరుతున్నారు



# దమ్మపేట మండలంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**దమ్మపేట, మార్చి 29, నేషనలిస్ట్ వాయిస్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత నాయకుడు నాయుడు చెన్నారావు నివాసంలో కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి మండల టీడీపీ అధ్యక్షుడు ఎండి వలీపాషా అధ్యక్షత వహించగా, సీనియర్ నాయకులు నాయుడు వీరస్వామి, బంధం శ్రీనివాసరావు, చిర్రా ధర్మారావు, భోగి సత్యం తదితరులు పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు ఉయ్యాల లక్ష్మీనారాయణ, సజ్జా అనంత, సయ్యద్ బాజీ, మల్లికార్జునరావు, ప్రసాద్, షేక్ మౌలాలి, నాయుడు సుబ్బారావు, కృష్ణ, చక్కరపు ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. అదేవిధంగా మండలంలోని గండుగులపల్లి గ్రామంలో వట్టి రమేష్, వెంపాటి చెన్నారావు, దొడ్డ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొద్దులగూడెం నాయుడుపేట రింగ్‌లో టీడీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం జరిపారు. నాచారం గ్రామంలో కూడా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా, మట్ట స్టాలిన్, దొండపాటి సుమన్, మాదాల శ్రీనివాసరావు, దొడ్డ రాజా, దొడ్డ విజయ్, పర్వతనేని సత్యనారాయణ, నారం సుబ్బారావు, సిద్దిన శ్రీనివాసరావు, రాజాబాబు, దొడ్డ చిన్నబ్బాయి, రాయల సూరిబాబు, చారి, వసంతరావు, చరమళ్ళ శ్రీను, రాయల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ స్థాపన లక్ష్యాలను గుర్తుచేసుకుంటూ, ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాలు మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి.

# పరమగురు క్రీస్తు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా మట్టల ఆదివారం ఆరాధన

**కేసముద్రం,మార్చి 29, నేషనలిస్ట్ వాయిస్:**

మహబూబాద్ జిల్లా కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామంలో పరమ గురుక్రీస్తు మినిస్ట్రీస్ పాస్టర్ వల్లాల కాస్మీనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా మట్టల ఆదివారపు ఆరాధను పిల్లలు పెద్దలు భక్తి శ్రద్ధలతో భక్తి గీతాలను ఆలపిస్తూ ఘనంగా జరుపుకున్నారు. యేసుక్రీస్తు సిలువలో మరణించే గుడ్ ఫ్రైడే కంటే ముందు ఆదివారన్ని మట్టల ఆదివారంగా క్రైస్తవులు జరుపుకుంటారని ఏసుక్రీస్తు ప్రభువుల వారు గాడిద పిల్ల మీద ఎక్కి యెరుషలేము మందిరానికి వచ్చినప్పుడు ప్రజలందరూ పొలంలో కొమ్మలు,ఖర్జూరపు మట్టలను పట్టుకొని దారిపొడుగున బట్టలను పరుస్తూ ప్రభువు పేరిట వచ్చు ఇశ్రాయెలు రాజు స్తుతింపబడును గాక అని కొనియాడారని ప్రవక్తల ప్రవచనము నెరవేర్చిన ప్రవచన పురుషుడు ఏసుక్రీస్తు అని మానవులందరినీ వారి పాపముల నుంచి విడిపించుటకు లోకానికి వచ్చాడని గ్రామంలోని ప్రతి వాడలో తిరుగుతూ శాంతి ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీహరి,ఆకుల నాగేశ్వరరావు,గుర్రాల ఎల్లయ్య, వల్లాల ఐలయ్య,ప్రవీణ్, సామ్యేల్, వల్లాల అనిత, మౌనిక, యశోద,లత,సుగుణమ్మ, కోమల,బిబి తదితర క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.



# ఆలూర్‌లో 'ఉల్లాస్' అక్షరాస్యత పరీక్షలు

పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఎంపీడీవో గంగాధర్, సర్పంచ్ ముక్కెర విజయ్

**ఆలూర్ నేషనలిస్ట్ వాయిస్ మార్చ్ 29**

ఆలూర్ మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం 'ఉల్లాస్' అక్షరాస్యత పరీక్షలును స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) గంగాధర్, సర్పంచ్ ముక్కెర విజయ్ పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గంగాధర్ మాట్లాడుతూ, వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ప్రభుత్వం 'ఉల్లాస్' పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ పరీక్షలకు అభ్యాసకుల నుంచి మంచి స్పందన లభించడం ఆనందదాయకమన్నారు. సర్పంచ్ ముక్కెర విజయ్ మాట్లాడుతూ, "గ్రామాలలో ఇంకా నిరక్షరాస్యత ఉండటం బాధాకరం. ప్రతి ఒక్కరూ చదువు నేర్చుకోవడం ద్వారా తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలి. ఉల్లాస్ వంటి పథకాల ద్వారా గ్రామీణ ప్రజలు ముందుకు రావడం అభినందనీయం. ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రాజారామ్,ఐకెపి ఏపీఎం భూమేశ్వర్ గౌడ్, సీసీ ప్రకాష్, వి వో లత, రోజా, రేఖ తదితరులు పాల్గొన్నారు.



# 48 గంటల్లో ఉపాధిహామీ జాబ్ కార్డు !

**తెలంగాణ మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్**


ఆసిఫాబాద్: కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకంలో పలు మార్పులు చేసింది. పథకం పేరును వీబీజీ రామ్ జీగా మారుస్తూ పనిదినాలు పెంచింది. సమయానికి వేతన చెల్లింపులు, ఆలస్యానికి పరిహారం అందించేలా భరోసా కల్పించింది. కొత్త జాబ్ కార్డు జారీ సులభతరం చేస్తూ, దరఖాస్తు చేసిన 48 గంటల్లో జారీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ-కేవైసీ అమల్లోకి తెచ్చింది. ఆధార్ కార్డుతో నేరుగా క్షేత్ర సహాయకుడిని సంప్రదిస్తే ఈ-కేవైసీ పూర్తి చేసి, ఉన్నతాధికారుల పరిశీలన అనంతరం కార్డు జారీ చేస్తారు.



# దారుణం.. విద్యార్థినికి వేధింపులు !

**తెలంగాణ మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్**

మేడ్చల్ జిల్లా ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో ఒక విద్యార్థిని లెక్చరర్ల వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. బీఎస్సీ డేటా సైన్స్ మూడవ సంవత్సరం చదువుతున్న తిరునాయన, అనారోగ్య కారణాలతో తరచూ కళాశాలకు హాజరు కాలేకపోయినా, డాక్టర్ సర్టిఫికెట్ సమర్పించి పరీక్షలు రాస్తున్నట్లు తెలిపింది. మొదటి సంవత్సరం నుంచే లెక్చరర్లు తనపై వేధింపులకు పాల్పడుతున్నారని, వ్యక్తిగత ఫోటోలను షేర్ చేస్తూ ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించింది. ఇటీవల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న సమయంలోనూ మానసిక ఒత్తిడికి గురిచేశారని, కాలేజీకి రాకుండా ఎవరితో తిరుగుతున్నావని అనుచిత వ్యాఖ్యలు చేశారని పేర్కొంది. బాధితురాలి తల్లి లెక్చరర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



To,
The Inspector of police
uppal PS, malkajgiri

Respected Sir,

I am Y. Tirunayana D/O Y. Anantha Sai kumar, Age: 20yrs, caste: OC, Occupation: student, R/o: Vamadeva Apartments, Kapra, Sainik-puri. I am stating that on 28/3/2026 at 3:00pm. am writing to lodge a formal complaint against two statistics faculty members Ms. Manjula (Class Incharge) and Ms. Kharani for ongoing harassment, humiliation, and mental torture over the past couple of months. This has severely impacted my mental health, leading me to attempt suicide recently. I request immediate action under relevant laws, including sections
Due to health issues, my attendance fell short, for which I submitted valid medical certificates. Despite this, I was forced to pay condonation and exam fees. Ms. Manjula publicly humiliated me by saying, "I don't know who you are roaming with" implying misconduct without basis.

# ఉల్లాస్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏపీఎం గోపు కిరణ్ కుమార్

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ మార్చి 29,**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండలంలోని కొనసముందర్ జిల్లా పరిషత్ పాఠశాలలో డ్వాక్రా మహిళా సంఘాలకు నిర్వహిస్తున్న ఉల్లాస్ పరీక్ష కేంద్రాన్ని ఆదివారం ఐకెపి ఏపిఎం గోపు కిరణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ విధానం,మహిళా సంఘాల హాజరు,పర్యవేక్షణ చర్యలను సమీక్షించారు. ఈ తనిఖీలో స్థానిక సర్పంచ్ బెజ్జారం రాకేష్,ఐకెపి సీసీ అడెల్లి రవి పాల్గొన్నారు. పరీక్షలు సక్రమంగా,పారదర్శకంగా నిర్వహించాలని ఆయన సూచించారు. మహిళా సంఘాల సభ్యులు ఉత్సాహంగా పరీక్షలకు హాజరయ్యారని వారు తెలిపారు.




# డబ్ల్యూ . డబ్ల్యూ.ఎఫ్ ఇండియా నవ క్రాంతి ఎఫ్ .పి .సి .ఎల్ ఆధ్వర్యంలో విజయవంతంగా ఎర్త్ అవర్ ప్రోగ్రాం

**కాల్వ శ్రీరాంపూర్, మార్చి 29, నేషనలిస్ట్ వాయిస్ :**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ బాలుర వసతి గృహంలో డబ్ల్యూ . డబ్ల్యూ.ఎఫ్ . ఇండియా నవ క్రాంతి ఎఫ్ .పి .సి .ఎల్ ఆధ్వర్యంలో ఎర్త్ అవర్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందిఇందులో భాగంగా డబ్ల్యూ . డబ్ల్యూ .ఎఫ్ ఇండియా నవ క్రాంతి ఎఫ్ .పి .సి .ఎల్ సంస్థ పర్యావరణం పరిరక్షణ కోసం మరియు గ్రామీణ ప్రాంతాలలో రైతులతో సేంద్రియ వ్యవసాయం కోసం రిజనరేటివ్ అగ్రికల్చర్ ప్రాజెక్టు ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తుందని రైతులకు భూమి కాలుష్యం,నీటి కాలుష్యం గాలి కాలుష్య నివారణ పైన అదే విధంగా పురుగుమందుల నిషేధం కోసం మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందని కాల్వశ్రీరాంపూర్ ఆర్ .ఎ . ప్రాజెక్టు మేనేజర్ టీ . సతీష్ కుమార్ పేర్కొనడం జరిగింది ఇందులో భాగంగా మార్చి చివరి శనివారం ప్రతి సంవత్సరం ఎర్త్ అవర్ అనే ప్రోగ్రాం ని నిర్వహించుకోవడం జరుగుతుంది ఇందులో భాగంగా మార్చి 28 శనివారం రోజు వసతి గృహంలో మరియు పరిసర ప్రాంతాల్లో గంటపాటు విద్యుత్ ఆఫ్ చేయడం జరిగింది ఇలా చేయడం వల్ల విద్యుత్ ఆదా అవడం మరియు పర్యావరణంలో ఉష్ణోగ్రత తగ్గి వాతావరణం చల్లబడుతుందని వారు పేర్కొనడం జరిగింది అదేవిధంగా వసతిగృహంలోని విద్యార్థులకు పర్యావరణంపై పరీక్ష నిర్వహించి గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీరాంపూర్ గ్రామ సర్పంచ్ బంగారి రమేష్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ పాల్గొని పర్యావరణం గురించి మాట్లాడడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నటువంటి డబ్ల్యూ . డబ్ల్యూ .ఎఫ్ . ఇండియా నవ క్రాంతి ఎఫ్ .పి .సి .ఎల్ ఆర్ .ఎ ప్రాజెక్టు మరింత ముందుకు వెళ్లాలని వారు తెలిపారు అదేవిధంగా ఇలాంటి కార్యక్రమాలకు మేము కూడా ముందుండి వారికి సహాయ సహకారాలు అందిస్తామని వారు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో నవ క్రాంతి ఆర్ .ఎ . ప్రాజెక్ట్ మేనేజర్ టీ .సతీష్ కుమార్ ఎఫ్ .పి .సి .ఎల్ సిబ్బంది, వసతి గృహం సిబ్బంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది



# తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా పర్శ స్వాతి

తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న స్వాతి

మొదటినుండి మహిళల సమస్యల పట్ల పోరాడుతున్న నాయకురాలు

**గోదావరిఖని మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్**



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో రామగుండం నియోజకవర్గం నుండి స్వాతి చురుగ్గా పాల్గొంటూ మహిళల సమస్యల పట్ల వెంటనే స్పందించే గుణం కలిగిన నాయకురాలుగా పేరు తెచ్చుకున్నారు ఏ రాజకీయ పార్టీతో ప్రమేయం లేకుండా కేవలం తెలంగాణ రాష్ట్ర సాధనలో అన్ని పార్టీలతో కలిసి పోరాటం చేసి చివరికి తెలంగాణ రాష్ట్రాన్ని స్వాధించుకోవడంలో ఈ ప్రాంతం నుండి చురుకైన కార్యకర్తగా పనిచేశారు ప్రస్తుతం స్వాతి తెలంగాణ ఉద్యమకారులతో కలిసి సమస్యల పట్ల ఉద్యమాలు నడుపుతున్నారు స్వాతి యొక్క ఉద్యమ చరిత్ర గమనించిన తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తన కార్యవర్గంతో కలిసి చర్చించి తెలంగాణలో మహిళల పట్ల వారి సమస్యల పట్ల స్పందిస్తూ మహిళల అభివృద్ధి కొరకు కృషి చేస్తుంద నే నమ్మకముతో తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా స్వాతిని నియమించినట్లు నియామక పత్రాన్ని అందజేశారు నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యతను అప్పగించిన ఉద్యమకారుల వేదిక నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ నా వంతు కృషిని తప్పకుండా చేస్తానని పర్శ స్వాతి అంటున్నారు

# "అరైవ్ అలైవ్ ఫేజ్-03"లో భాగంగా ఉచిత కంటి పరీక్ష శిబిరం

రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**గోదావరిఖని మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్**

"అరైవ్ అలైవ్ ఫేజ్-03" కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మండలంలోని రాంపల్లి గ్రామంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు గ్రామానికి వచ్చి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది గ్రామస్తులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 20 మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందించగా,5 మందిని కేటరాక్ట్ శస్త్రచికిత్స కోసం రిఫర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని,సీట్ బెల్ట్ మరియు హెల్మెట్ వినియోగం ద్వారా ప్రాణాపాయాలను నివారించవచ్చని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపకూడదని హెచ్చరించారు. రోడ్డు భద్రతపై,ట్రాఫిక్ నియమాల పాటింపు గురించి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రజలకు సురక్షిత ప్రయాణంపై సూచనలు చేశారు.



# డ్వాక్రా మహిళలకు ఉల్లాస్ అమ్మకు అక్షరమాల పరీక్షలు నిర్వహించారు

**నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ మార్చ్ 29,**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండలంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం,ఉల్లాస్ అమ్మకు అక్షరమాల,పరీక్షలను నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఐకెపి ఏపీఎం గోపు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు,కమ్మర్ పల్లి మండలంలోని మొత్తం 10 సెంటర్లలో డ్వాక్రా మహిళలకు జిల్లా పరిషత్ పాఠశాలలలో పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజా శ్రీనివాస్,ఎంఈఓ నేర ఆంధ్రయ్య పరీక్షా కేంద్రాలను సందర్శించి నిర్వహణను పరిశీలించారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పరీక్షల్లో పాల్గొన్న మహిళలు మాట్లాడుతూ, చదువురాని మహిళలకు విద్యావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అక్షరాస్యత పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని, డ్వాక్రా మహిళలు కోరారు.



# ఉధ్రుతమవుతున్న డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమం

**ఆగని నిరసన జ్వాలలు**

**సామాజిక కార్యకర్త స్థానిక కౌన్సిలర్ వర్ధినేని రవీందర్ రావు ఆధ్వర్యంలో 7వ రోజు నిరసన దీక్ష చేపట్టిన హుజురాబాద్ ప్రాంత ప్రజలు**

**హాజరైన రైతు ప్రజాసంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు.**



**హుజురాబాద్, మార్చ్ 29, నేషనలిస్ట్ వాయిస్ :**

హుజురాబాద్ ప్రాంత సమీపంలో సిర్సపల్లి గ్రామ సరిహద్దు ప్రాంతంలో జనావాసాల మధ్య ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా నెలకొల్పే డంపింగ్ యార్డ్ ప్రాజెక్టును వెంటనే రద్దు చేయాలని గత వారం రోజులుగా చేస్తున్న నిరసనల దీక్షల తో హుజురాబాద్ ప్రాంతంతో పాటు చుట్టు పక్క ప్రాంతాలకు ఉద్యమ సెగలు విస్తరించి మహోద్యమ రూపంగా మారే అవకాశాలు ఉన్నాయని. తక్షణమే ప్రభుత్వం స్పందించాలని ఆదివారం సామాజిక కార్యకర్త స్థానిక 14వ వార్డు కౌన్సిలర్ వర్ధినేని రవీందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన దీక్ష శిబిరంలో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, రైతు ప్రజాసంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ,ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా జనావాసాల మధ్య చేపట్టే డంపింగ్ యార్డ్ ప్రాజెక్టును వెంటనే రద్దు చేయాలని. లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు.గుట్టు చప్పుడు కాకుండా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలనే పాలకుల వైఖరి పై గత వారం రోజులుగా వివిధ వర్గాల వారు చేస్తున్న నిరసనలు హోరెత్తుతున్నా ప్రభుత్వంలో కనీస చలనం లేక పోవడం ఇదేమి ప్రజా ప్రభుత్వ పాలన అని రామారావు ప్రశ్నించారు.ఇక్కడ నెలకొల్పే డంపింగ్ యార్డ్ ప్రాజెక్టు నుంచి విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని గొప్పలు చెప్పే పాలకులు. విద్యుత్ ప్లాంట్ నుంచి వెలువడే నీళ్ళు భూమిలోకి ఇనికి సాగుకు పనికి రాకుండా పంటలకు తీవ్ర నష్టం జరుగుతుందని, ప్రజలకు పశువులకు, మత్స్య కార్మికులకు ప్రాణాంతకంగా తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. వాతావరణంలోనే ఎన్నటికీ నశించని విషపదార్థాలు వెలువడి పాడి పంటల దిగుబడి తగ్గి అన్నదాతలకు తీవ్ర స్థాయిలో నష్టపోతారని. ప్రజలకు, పశువులకు క్యాన్సర్ సోకి మనిషి ఆరోగ్యం దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని. గర్భిణీ స్త్రీలకు డెలివరీ సమస్యలు తలెత్తి హుజురాబాద్ ప్రాంతమే కాకుండా... జననాలు ఆగి పోతాయని.. తల్లి పాలు, ఆవు పాలు విషమై కలుషితమై భవిష్యత్ తరాలు వారు వలస పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. హుజురాబాద్ ప్రాంతమే కాకుండా సమీప 4 జిల్లాల వరకు ఈ ప్రాజెక్టు ప్రభావం ఉంటుందని తెలిపారు. అధికారులు, పాలకులు మభ్యపెట్టే ప్రయత్నాలు మానుకొని ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా చేపట్టే ఈ డంపింగ్ యార్డ్ ప్రాజెక్టు పనులను తక్షణమే నిలిపి వేయాలని. జనావాసాలకు దూరంగా ఇట్టి డంపింగ్ యార్డు ప్రాజెక్టును తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోలాడి రామారావు, బండ శ్రీనివాస్, నాగార్జున డైరీ చైర్మన్ ప్రభాకర్ రావు, వర్ధినేని రవీందర్ రావు, ఎడవెల్లి కొండాల్ రెడ్డి, కౌన్సిలర్ సింధూర, అసిస్టెంట్ ప్రొఫెసర్ కిషన్ రావు, సర్పంచ్ పోల్సాని రామారావు, జయపాల్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సుధాకర్ రావు పాత్రికేయులు విష్ణు దాస్, గోపాల్ రావు, మందల యాదగిరి, తాళ్ళపల్లి రమేష్ లతో పాటు ఆర్టీసీ ఉద్యోగులు వివిధ ప్రజాసంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున శిబిరంలో పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో ఉత్సాహంగా "ఉల్లాస్" పరీక్షలులి

## షాద్ నగర్ నియోజక వర్గంలో పరీక్ష కేంద్రాల పర్యవేక్షణ

**ఫరూక్ నగర్, కేశంపేట మండలాల్లో ఆయా గ్రామాల పరిశీలన**

**రంగారెడ్డి జిల్లాలో అక్షరాస్యత పెంచడమే లక్ష్యం**

**వయోజన విద్యా కేంద్రం రంగారెడ్డి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ అనిత స్పష్టీకరణ**

**లింగారెడ్డిగూడెం, పాపిరెడ్డిగూడెం, వేముల నర్వ, కమ్మదనం, వెలిజర్ల గ్రామాల్లో పర్యటన**

**షాద్ నగర్ నేషనలిస్ట్ వాయిస్ మార్చి 29 :**



గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యులైన వారిలో అక్షర వెలుగులు నింపడంతో పాటు చదువు మధ్యలో ఆపేసిన వారికి విద్య అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యాచరణ చేపడుతున్నాయనీ విద్యాశాఖ, సెర్ప్ ఆధ్వర్యంలో ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్‌లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ సొసైటీ) పేరుతో స్వయం సహాయక సంఘాల సభ్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే ప్రక్రియ రంగారెడ్డి జిల్లాలో ప్రారంభించామనీ వయోజన విద్యా కేంద్రం రంగారెడ్డి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ అనిత స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో వయోజనులకు గ్రామాల్లో అక్షరాస్యతపై శిక్షణ పూర్తి చేసిన సందర్భంగా పరీక్షలను ఆదివారం ఆయా గ్రామాలలో నిర్వహించినట్లు వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ అనిత వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లాలోని షాద్ నగర్ నియోజక వర్గం ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం, వెల్జర్ల, కమ్మదనం గ్రామాలతో పాటు కేశంపేట మండలం వేముల నర్వ గ్రామాల్లో నిర్వహించిన పరీక్షా కేంద్రాలను డిప్యూటీ డైరెక్టర్ అనిత స్వయంగా తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లింగారెడ్డిగూడెం పరీక్షా కేంద్రం వద్ద సర్పంచ్ ప్రవీణ్ కుమార్ (ఎంసీ రాజు), ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ లతో ఆమె మాట్లాడారు. ఈ సెంటర్లో మొత్తం 30 మంది వయోజనులు పరీక్షలు రాసినట్లు తెలిపారు. ఏపీఎం జయ సిసి రామచంద్ర బుక్ కీపర్ మమత వీరేష్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఇలాంటి పరీక్షల వల్ల మహిళలలో విద్యా చైతన్యం జరుగుతుందని తద్వారా సమాజం అభివృద్ధి జరుగుతుందని వైద్యన విద్యాశాఖను గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ లు అభినందించారు. అనంతరం వెలజర్ల గ్రామంలో కూడా పరీక్ష కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. కేశంపేట మండలం వేముల నర్వ, పాపిరెడ్డి గూడలో పరీక్ష కేంద్రాలను సైతం ఆమె స్వయంగా సందర్శించారు.

**జిల్లాలో అక్షరాస్యతను పెంచుతాం..**

అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఈ మేరకు జిల్లాలోని స్వశక్తి సంఘాల్లో చదువు రాని, మధ్యలో ఆపేసిన సభ్యులను గుర్తించి వివరాలు నమోదు చేశారని వీరికి చదువు నేర్పి ఆర్థిక, డిజిటల్, అక్షరాస్యత, వాణిజ్య నైపుణ్యాలు, ఆరోగ్య సంరక్షణపై ఈ చదువుల ద్వారా అవగాహన కలిస్తారనీ ఉల్లాస్ పథకంతో అక్షరాస్యత పెంపొందుతుందనీ ఆమె వివరించారు. జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ, సెర్ప్ శాఖ సమన్వయంతో నిరక్షరాస్యులను గుర్తించాం అని ఆమె వివరించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఉల్లాస్ పథకం ద్వారా లక్ష్యం కంటే ఎక్కువ మందికి ఇప్పటికే గుర్తించాం అన్నారు. రంగారెడ్డి జిల్లాలో 73వేల 832 మంది నిరక్షరాస్యులను గుర్తించాల్సిన లక్ష్యం ఉండగా అంతకన్నా ఎక్కువ 77,774 మందిని జిల్లావ్యాప్తంగా గుర్తించినట్లు ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం మొదటి విడతలు 38 వేల 869 మంది పరీక్షలు రాస్తున్నారని ఆమె వివరించారు. రంగారెడ్డి జిల్లాలో మొత్తం 27 మండలాలకు గాను 558 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో 21 గ్రామీణ మండలాలు, ఆరు అర్బన్ మండలాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మిగతా వారికి రెండవ దఫా పరీక్షలు ఏప్రిల్ 15న నిర్వహిస్తామని ఆమె స్పష్టం చేశారు. నిరక్ష రాస్యులైన మహిళలు, పురుషులు భవిష్యత్తులో చక్కని ఫలితాలు దీనితో సాధించగలుగుతారనీ ఆమె మీడియాతో ఆశాభావం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారి, డిఆర్డిఓల సహకారంతో జిల్లాలో అక్షరాస్యతను పెంచడమే తమ లక్ష్యం అన్నారు. ఆదివారం జరిగిన పరీక్షలను విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ అనితతో పాటు వేముల నర్వ సర్పంచ్ సువర్ణ, ఏపీఎం కవిత, సిఆర్పి పాండు, సీసీ అలివేలు, కార్యాలయ సిబ్బంది శ్రావణి తదితరులు పాల్గొన్నారు..(లోకల్ టైమ్స్ న్యూస్ తెలంగాణ

## బెల్లంపల్లి పట్టణంలోని తాపీసంఘభవన్ లో జనహిత సేవా సమితి 9వ వార్షికోత్సవం సందర్బంగా సదాశయ ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన నేత్ర,అవయవ దాన మరియు శరీర దాన అవగాహన సదస్సు

**నేషనలిస్ట్ వాయిస్ మార్చి 29**

బెల్లంపల్లి పట్టణంలోని తాపీసంఘభవన్ లో జనహిత సేవా సమితి 9వ వార్షికోత్సవం సందర్బంగా సదాశయ ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన నేత్ర,అవయవ దాన మరియు శరీర దాన అవగాహన సదస్సు మరియు అంగీకార పత్రాల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి అవయవదానం చేసిన కుటుంబసభ్యులను సన్మానించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్ మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి రమేష్ రేణికుంట్ల ప్రవీణ్‌లి మాట్లాడుతూ సమాజానికి మంచి చేయాలన్న ఆలోచన ప్రతి ఒక్కరిలోకలగాలని,అవయవదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.జనహిత సేవా సమితి చేస్తున్న కార్యక్రమాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జనహిత సేవాసమితి అధ్యక్షులు ఆడెపు సతీష్ సభ్యులు విజయ్ కుమార్ ,సంతోష్ ,ఇప్ప రవి ,రమాదేవీ ,చందు , తదితరులు పాల్గొన్నారు.

# "అరైవ్ అలైవ్ ఫేజ్-03"లో భాగంగా ఉచిత కంటి పరీక్ష శిబిరం

## రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

## పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేష్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో,మార్చి 29,నేషనలిస్ట్ వాయిస్**

"అరైవ్ అలైవ్ ఫేజ్-03" కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మండలంలోని రాంపల్లి గ్రామంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు గ్రామానికి వచ్చి పరీక్షలు నిర్వహించారు.ఈ శిబిరంలో సుమారు 200 మంది గ్రామస్తులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు.వీరిలో 20 మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందించగా,5 మందిని కేటరాక్ట్ శస్త్రచికిత్స కోసం రిఫర్ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని,సీట్ బెల్ట్ మరియు హెల్మెట్ వినియోగం ద్వారా ప్రాణాపాయాలను నివారించవచ్చని సూచించారు.అలాగే మద్యం సేవించి వాహనం నడపకూడదని హెచ్చరించారు.రోడ్డు భద్రతపై,ట్రాఫిక్ నియమాల పాటింపు గురించి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రజలకు సురక్షిత ప్రయాణంపై సూచనలు చేశారు.



# గురుకుల పాఠశాల విద్యార్థిని ఆత్మహత్య.. అసలు కారణం ఏంటంటే!

**తెలంగాణ మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్**



మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న శ్రీ హిందూ అనే విద్యార్థిని, పాఠశాలలో జరిగిన కొన్ని సంఘటనలతో మనస్తాపానికి గురై పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. నాలుగు రోజుల క్రితం ఈ ఘటన జరగగా, మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల జిల్లా ఆసుపత్రిలో చేర్పించారు. నాలుగు రోజుల చికిత్స అనంతరం ఆదివారం ఆమె మృతి చెందింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# 8 ఇంక్లైన్ కాలనీ కార్మిక కుటుంబాలకు ప్రత్యామ్నాయ శుద్ధ జలాన్ని సరఫరా చేసే ఏర్పాట్లు వెంటనే చేయాలి

**తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్**

**8ఇంక్లైన్ కాలనీ, మార్చి 29,నేషనలిస్ట్ వాయిస్**




గత 15 రోజులుగా 8 ఇంక్లైన్ కాలనీ కార్మిక కుటుంబాలు నీటి ఎద్దడితో శుద్ధ జలాలు ప్రతిరోజు సరఫరా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టి శుద్ధ జలాన్ని అందించే కార్యక్రమాన్ని యాజమాన్యం చేపట్టాలని ఎనిమిదవ కాలనీ సివిల్ డిపార్ట్మెంట్ ఫిల్టర్ బెడ్ ను సందర్శించి పరిశీలించిన అనంతరం ఐలి శ్రీనివాస్ మాట్లాడుతూ,వేసవి తీవ్రత రాకముందే గత 15 రోజులుగా కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మైన్ వాటర్ కలిపి ఇస్తున్న కూడా ప్రతిరోజు సరఫరా చేయడం లేదని ఏ టైం కి ఇస్తారో తెలియని పరిస్థితుల్లో గృహిణిలు ఇబ్బంది పడుతున్నారని సరఫరా ఆయన నీరు కూడా నిత్యావసరాలకు తప్ప తాగడానికి వినియోగించే పరిస్థితిలో లేవని వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టి గోదావరిలో అడ్డుకట్ట వేసి ఎల్లంపల్లి నీటిని విడుదల చేసి వాటిని వాడుకున్ననే విధంగా ఫిల్టర్ బెడ్ ల ద్వారా ఫిల్టర్ చేసి శుద్ధ జలాన్ని కార్మిక కుటుంబాలకు సరఫరా చేసే ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా గత ఆరు నెలలుగా ఆర్ జీవన్ ఏరియా ఓల్డ్ సి హెచ్ పి వద్ద పైప్ లైన్ డ్యామేజ్ అయి రోజుకు లక్ష లీటర్ల వరకు వృధాగా భూమి పాలవుతున్న దాన్ని అరికట్ట లేకపోవడం శోచనీయమని వెంటనే దానిపై యాజమాన్యం చర్యలు తీసుకొని నీటి వృధాను అరికట్టాలని తద్వారా కాలనీవాసులకు నీటి కొరత తీర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు బేతి చంద్రయ్య మామిడి

# పర్సనల్ విభాగ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం

**సింగరేణి, మార్చి 28, నేషనలిస్ట్ వాయిస్.**

సింగరేణి సంస్థ ప్రధాన కార్యాలయంలో పర్సనల్ విభాగ పనితీరుపై సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. జి.ఎం (పర్సనల్) వెల్ఫేర్ ఙ సిఎస్ఆర్ జి.వి. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సమావేశం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగింది.ఈ సందర్భంగా అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో ఆయన విభాగాల వారీగా పనితీరును సమీక్షించారు. ముఖ్యంగా కారుణ్య నియామకాలు, టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపుల ప్రక్రియలపై వివరంగా చర్చించారు.ఉద్యోగులకు సంబంధించిన టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులను సకాలంలో పూర్తి చేయాలని, ఎటువంటి జాప్యం లేకుండా నిబంధనలకు అనుగుణంగా వేగవంతంగా చర్యలు చేపట్టాలని జి.వి. కిరణ్ కుమార్ ఆదేశించారు. అలాగే ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.ఈ సమావేశంలో డి.జి.ఎం (పర్సనల్)లు కేసా నారాయణరావు, ముకుంద సత్యనారాయణ, సీనియర్ పి.ఓ ఎం. శ్రీనివాస్, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్. సుజ్ఞాన్, వెల్ఫేర్ పి.ఏ కే. వరప్రసాదరావు పాల్గొన్నారు. అదేవిధంగా అన్ని ఏరియాల పర్సనల్ విభాగ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.



# జమ్మికుంటలో " అమ్మకు అక్షరాలు " పరీక్ష ఘన విజయం

## మహిళా విద్యాభివృద్ధికి మరో ముందడుగు

**జమ్మికుంట, మార్చి 29, నేషనలిస్ట్ వాయిస్ :**


జమ్మికుంట మండలంలో మహిళల అక్షరాస్యతను పెంపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన " అమ్మకు అక్షరాలు " కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిర్వహించిన ఎన్ఐఎస్ పరీక్ష విజయవంతమైంది. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అభ్యాసకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ విద్యా నైపుణ్యాలను పరీక్షించుకున్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా, శ్రద్ధతో సాగడం విశేషం.ఈ పరీక్షకు ముఖ్య అతిథిగా 22వ వార్డు కౌన్సిలర్ మంద రాధ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి, పరీక్ష నిర్వహణను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళలు చదువులో ముందుకు రావడం సమాజ పురోగతికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి మహిళ చదువుకుంటే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని, అక్షరాస్యతతో మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో మహిళా సాధికారత లక్ష్యంగా జిల్లా గ్రామీణ విద్యాశాఖ ఆధ్వర్యంలో, జిల్లా యోజన సమన్వయంతో అక్టోబర్ నెల నుండి వంద రోజులపాటు " అమ్మకు అక్షరాలు " కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో చదువు రాని మహిళలకు అక్షరాస్యత కల్పించేందుకు ప్రతి పది మందికి ఒక వాలంటీర్‌ను నియమించి వారికి అక్షర జ్ఞానం, లెక్కలు, ప్రాథమిక విద్యను నేర్పించారు. గ్రామ స్థాయిలో వాలంటీర్లు నిత్యం కృషి చేసి మహిళల్లో చదువుపై ఆసక్తి పెంచినట్లు తెలిపారు. ఆదివారం నిర్వహించిన పరీక్ష మహిళలలో నేర్చుకున్న విద్యను అంచనా వేసే కీలక దశగా నిలిచిందని, పరీక్షల ద్వారా వారి నైపుణ్యాలు మరింత మెరుగుపడతాయని అన్నారు. చదువు ఉన్నప్పుడే మనకు గౌరవం, గుర్తింపు లభిస్తుందని, అందరూ నిరంతరం విద్యను కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల ఆర్పీలు కలిసి కౌన్సిలర్ మంద రాధను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఎల్ఎఫ్ ఓబీ గుల్లి తిరుమల, ఆర్పీ రామగిరి ఉమ, ఎల్ఎఫ్ ఆర్పీ సరళతో పాటు ఇతర మహిళా సంఘాల ప్రతినిధులు, వాలంటీర్లు, అభ్యాసకులు పాల్గొన్నారు.పరీక్ష అనంతరం అభ్యాసకులందరిలో ఉత్సాహం కనిపించగా, వారు తమకు లభించిన విద్యా అవకాశంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించడమే కాకుండా, స్వయం ఆధారిత జీవనానికి దారి చూపుతోందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.మొత్తానికి " అమ్మకు అక్షరాలు " కార్యక్రమం ద్వారా జమ్మికుంట మండలంలో మహిళలలో విద్యా చైతన్యం పెరిగి, సమాజంలో మార్పుకు నాంది పలుకుతోందని చెప్పవచ్చు.



# మనోవికాసానికి క్రీడలు తోడ్పడతాయి

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి,మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్ :**

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పటాన్ చెరువు జాతీయ సేవా పథకం శిబిరాలలో ఈరోజు క్రీడలు మరియు మెహేంది డిజైనింగ్ పోటీలు నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం ప్రవీణ తెలిపారు. దత్తత గ్రామాలైన పోచారం, కట్ట పోచారం గ్రామంలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాలలో భాగంగా ప్రోగ్రామ్ అధికారులు ప్రొఫెసర్ ఆకుల వెంకటేశం, డాక్టర్ కరుణ కుమారి, అధ్యాపకులు రూహి తరన్నుం మరియు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వాలంటీర్లకు బ్యాడ్మింటన్, కబడ్డీ, కోకో మరియు మెహేంది డిజైనింగ్ వంటి పోటీలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో శారీరక దారుఢ్యం, మనోవికాసానికి దోహదం చేస్తున్నామని అన్నారు. గత ఐదు రోజులుగా విద్యార్థుల సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి క్లీనింగ్ స్వచ్ఛత వంటి శారీరక కార్యక్రమాల్ని కాకుండా ఆలోచన తీరును, వారి ప్రవర్తనను మార్చుకునే విధంగా వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారు.





## మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

### అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి సైనా జైస్వాల్

**హైదరాబాద్, మార్చి 28: నేషనలిస్ట్ వాయిస్**

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని, మహిళా అభివృద్ధితోనే సమాజాభివృద్ధి సాధ్యమని అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి, మోటివేషన్ స్పీకర్ నైనా జైస్వాల్ అన్నారు. అఖిల భారత పద్మశాలి సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు వనం దుష్యంతల అధ్యక్షతన శనివారం నారాయణగూడ లోని పద్మశాలి భవన్ లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన మహిళలను ఘనంగా సత్కరించారు. వివిధ రకాల పోటీలు, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిలువేరు సునీత, మిర్యాల విశ్వరేఖ, బాసాని పద్మ, బండారు లక్ష్మీ, పొట్టబత్తిని అరుణ. వై. వాణి, గడ్డం కీర్తన, కొండబత్తిని కృష్ణా సంతోషి, పులి భువనేశ్వరి, భాగ్యలక్ష్మీ, బొమ్మ ప్రవళిక, వర్ణ లీల, అశ్విత, స్రవంతి, యశోద, డాక్టర్ సమత, అమరావతి, సుజాత, రూపా సదాశివ్, శారద, పవిత్ర వాణి, రచన, రేణుక, విజయ లక్ష్మీ, మాధవి, సంతోషి, పూర్ణిమ, తదితరులు పాల్గొన్నారు.సన్మాన గ్రహీతలు చర్మవ్యాధి నిపుణురాలు డాక్టర్ పవిత్ర వాణి, న్యాయవాది రచన వడ్డేపల్లి, బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ సమత, ఎగ్జిబిషన్ సొసైటీ మెంబర్ వనం ఉష, సామాజిక కార్యకర్త బొమ్మ ప్రవల్లిక, లెక్చరర్ చందుబట్ల ప్రమీలాదేవి, షాద్‌నగర్ కౌన్సిలర్ వొగ్గు కీర్తన, మెరైన్ సైంటిస్ట్ పల్లె జ్యోత్స్న, సామాజిక కార్యకర్త బైరి అమరావతి, పోటీ చేసిన కార్పొరేటర్ పున్నా నిర్మలా గణేష్, క్రీడాకారులు అంబటి హాసిని, యూట్యూబర్ వనం సాయిజ్యోతి, యూట్యూబర్ దీపికా నరేష్, సూర్యకళా రెబ్బా, తదితరులను ఘనంగా సత్కరించి అభినందించారు.



## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు వేసిన స్పీకర్..

**తెలంగాణ మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్**

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు అడ్డుపడుతున్నారంటూ బీఆర్ఎస్ ఎమట?్మల్యేలందరిపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సస్పెన్షన్ వేటు వేశారు. సమావేశాలు ముగిసే వరకు వారిపై సస్పెన్షన్ కొనసాగేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. బడ్జెట్‌పై చర్చను అడ్డుకుంటున్నారని వారిపై స్పీకర్ సీరియస్ అయ్యారు.తెలంగాణ అసెంబ్లీలో గందరగోళం.. పొంగులేటిని బర్తరఫ్ చేయాలని సభకు ఆటంకం కలగించవద్దని పలుమార్లు విజ్ఞప్తి చేసినా బీఆర్ఎస్ నేతలు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ నేతలందరినీ ఈ సెషన్ మొత్తం సస్పెన్షన్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. సభ నుంచి బయటకు వెళ్లిన కారు పార్టీ ఎమ్మెల్యేలంతా తెలంగాణ భవన్‌కు వెళ్లారు. మరికాసేపట్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ప్రెస్ మీట్ నిర్వహించనున్నారు.కాగా, హైదరాబాద్‌లో రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అక్రమంగా మైనింగ్ చేస్తోందని.. అది మంత్రి పొంగులేటికి చెందిన కంపెనీ అని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. దీనిపై వెంటనే ప్రతి పక్ష నేత ఆధ్వర్యంలో సభా సంఘం ఏర్పాటు చేసి సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేస్తోంది. నిన్నటి నుంచి సభలో దీనిపై గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. నేడు కూడా కారు పార్టీ ఎమ్మెల్యేలు స్పీకర్ పోడియం వద్ద వెళ్లి పెద్దఎత్తున నినాదాలు చేశారు. దీంతో సభను అడ్డుకుంటున్నారంటూ స్పీకర్ వారిపై సస్పెన్షన్ వేటు వేశారు..




## మంజీరా, నక్క వాగును కాలుష్యం నుండి కాపాడాలి

### కాలుష్య నివారణకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలి

### మూసిలాగా మంజీరా ను శుద్ధి చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

### రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బహిరంగ లేఖ

**నేషనలిస్ట్ వాయిస్, సంగారెడ్డి ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లాలో ఉన్న మంజీరా, నక్క వాగులను కాలుష్యం నుండి కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. నేడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి సంగారెడ్డి జిల్లాలో ఉన్న మంజీరానదిని, నక్క వాగులను కాలుష్యం బారి నుంచి కాపాడాలని, అందుకు అవసరమైన నిధులు బడ్జెట్ లో కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బహిరంగ లేఖ రాయడం జరిగింది. నేడు కేవలం కిషన్ భవన్లో బహిరంగ లేఖను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంజీరా నది సంగారెడ్డి జిల్లాతో పాటు మెదక్, హైదరాబాదు, రంగారెడ్డి, నిజామాబాద్ కామారెడ్డి లకు తాగునీటిని అందిస్తూ జీవనాధారంగా ఉన్నదని అన్నారు. దీనిపై జిల్లాలో అనేకమంది రైతులు, మత్స్యకారులు, వృత్తిదారులు, ప్రజలు ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు.మంజీరా నది వెంట అనేక పట్టణాలు, గ్రామాలు, పరిశ్రమ లు విస్తరించి ఉన్నాయని అన్నారు.సంగారెడ్డి జిల్లాకు గుండెకాయ లాంటి మంజీరా జలాలను పరిశ్రమల వ్యర్థ కాలుష్య జలాలు వలన కాలుష్యమయమైపోతున్నాయని అన్నారు.మంజీరా నది వెనుక పక్కన ఉన్న అనేక గ్రామాల ప్రజలు ఈ కాలుష్యం తోటి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా నక్క వాగు కాలుష్యం వలన పటాన్చెరు సంగారెడ్డి, కంది మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మంజీరను, నక్క వాగును కాలుష్యం నుంచి పరిరక్షించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కాలుష్య జలాలను విడుదల చేస్తూన్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాలుష్య నివారణ కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాలుష్యమయం అవుతున్న చెరువులు, కుంటలను కాపాడాలని కోరారు. మూసిలాగా మంజీరా ను శుద్ధి చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు పి. కృష్ణ తదితరులు పాల్గొన్నారు




# కోల్ బెల్ట్ ప్రాంతంలో పలు రంగాల్లో ప్రతిభావంతులను గుర్తించి

### పవిత్రమైన ఉగాది పురస్కారాలు అందజేత

### తారా. ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో

**గోదావరిఖని మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్**

కోల్ బెల్ట్ ప్రాంతంలో పలు రంగాలలో ప్రతిభావంతులను గుర్తించి హైదరాబాద్ తారా ఆర్ట్స్ అకాడెమీ నల్లవజ్రం, ఉగాది పురస్కారాలను అందజేయడం ప్రశంసనీయమని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సంకె రాజేష్ ను అతిథులు అభినందించారు. తారా ఆర్ట్స్ అకాడెమీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి స్థానిక మార్కండేయ కాలనీలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉగాది కళోత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఎన్సీపీ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ మేకల శ్రీధర్ యాదవ్, సాంస్కృతిక సారథి రాష్ట్ర బాధ్యులు అంతడుపుల నాగరాజు, ఇతర అతిథులు మాట్లాడుతూ ప్రతి రంగంలోనూ విశేష సేవలందిస్తున్న వారు తమ సేవలకు గుర్తింపుగా ఒక చిన్న ప్రశంస కోరుకోవడం సహజమని, రాష్ట్ర వ్యాప్తంగా కోల్ బెల్ట్ విస్తరించి ఉన్న ప్రాంతాలలో సింగరేణి సంస్థతో బంధం, అనుబంధం ఉన్న కవులు, కళాకారులు, రచయితలు, క్రీడాకారులు, పాత్రికేయులు, వైద్యులు తదితర రంగాలవారికి అవార్డులు అందజేయడం ప్రశంసనీయమన్నారు. దేశ, విదేశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న తారా ఆర్ట్స్ అకాడెమీ గోదావరిఖని వేదికగా 2021, 2023, 2026 లో కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. కాగా కార్యక్రమానికి ముందు అతిథులు, పురస్కార గ్రహీతలకు నిర్వాహకులు మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు సంకె




రాజేష్ అధ్యక్షత వహించగా, పలు రంగాలకు చెందిన ఈద రామ్ చందర్, పందిల్ల శ్యాం సుందర్, డాక్టర్ జి.రమేష్ బాబు, శ్రీనిధి, జి.మోహన్, బోడకుంట వెంకటరాజం, తిప్పబత్తిని అంజయ్య, గంధం శ్రీనివాస్, కొమ్ము అశోక్ తదితరులకు నల్ల వజ్రం, ఉగాది పురస్కారాలను అందజేయగా ప్రముఖ సినీ సంగీత దర్శకులు ఘంటాడి కృష్ణ సంగీత విభావరి, కళాకారుల నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. ఇంకా ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు కవ్వంపల్లి స్వామి, దామెర శంకర్, మేజిక్ రాజా, దయా నర్సింగ్,చంద్రపాల్, చీకటి అంజయ్య, కనకం రమణయ్య, చల్లా ప్రవీణ్, గజెల్లి రాజలింగు, పెద్దుల్ల శ్రీనివాస్, నర్సయ్య, పలు జిల్లాలకు చెందిన పురస్కార, అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ44 వ ఆవిర్భావం సందర్భంగా తెలుగు తమ్ముళ్ళ సంబురాలు.

### ఖని చౌరస్తాలో కేక్ కటింగ్ స్వీట్లు పంపకాలు

### చౌరస్తాలో పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలు

**గోదావరిఖని మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్**

రామగుండం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 44వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం జరిగింది.గాంధీనగర్ టిఎన్ టి యూ సి,కార్యాలయంలో మరియు మెయిన్ చౌరస్తాలో జెండా ఆవిష్కరించటం జరిగింది. పార్టీ కార్యాలయంలో కే నిమ్మకాయల ఏడుకొండలు, మెయిన్ చౌరస్తాలో ముదిగంటి దామోదర్ రెడ్డి ఆవిష్కరించటం మహిళలు కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేయడం జరిగింది.ఇందులో భాగంగా పార్టీ సీనియర్ నాయకులు కనకం పోషమల్లు కామెర రాజబాబు ని సత్కారించడం జరిగింది. నిమ్మకాయల ఏడుకొండలు మాట్లాడుతూ.. డాక్టర్ నందమూరి తారకరామారావు 1982 మార్చి 29 నాడు హైదరాబాదు నడిబొడ్డున తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల కాలంలోనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకొచ్చినటువంటి మహానుభావుడు అదేవిధంగా వారు చేపట్టినటువంటి అనేకమైన సంక్షేమాలు కిలో రెండు రూపాయలు బియ్యము జనతా వస్త్రాలు ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు అదేవిధంగా ప్రతి పల్లెకి బస్సు సౌకర్యము కరెంటు సౌకర్యము అదేవిధంగా రెండు జిల్లాలు దగ్గరగా ఉండాలనే భావంతో గోదావరి నదిపై బ్రిడ్జి నిర్మించిన గొప్ప నాయకుడు అదేవిధంగా తెలుగుదేశం పార్టీ ఎన్ టి రామారావు అడుగుజాడల్లో నారా చంద్రబాబునాయుడు పార్టీని మోస్తూ ఈ రోజున అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలను తలపెట్టినటువంటి గొప్ప ఘనుడు నారా చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీలోనే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గోదావరిఖనిలో కోర్టుని నిర్మించి నటువంటి మహానుభావుడు నారా చంద్రబాబునాయుడు అదేవిధంగా రామగుండం నియోజకవర్గంలో తాగునీటిని కొరత తీర్చడం కార్పొరేషన్ కార్యాలయం నిర్మించినటం, కొత్త కూరగాయల మార్కెట్ నిర్మణం, అదే విధంగా వంద పడకల హాస్పిటల్ నిర్మించినటువంటి గొప్ప నాయకుడు అదే విధంగా తాగునీటి కోసము వేల మందికి ట్యాంకులు నిర్మించి తాగునీటి కొరత లేకుండా చేసినటువంటి నాయకుడు నారా చంద్రబాబునాయుడు వారి అడుగుజాడల్లో రామగుండం నియోజకవర్గ ముందుకు సాగుతుంది రాబోవు కాలంలో



తెలుగుదేశం పార్టీ రామగుండం నియోజకవర్గంలో అధికారం చేపడుతుందని అదేవిధంగా నారా లోకేష్ బాబు యువకిశోరం తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు సభ్యత్వం నమోదు కార్డులపై ఐదు లక్షల రూపాయలు ప్రమాద బీమా అదేవిధంగా కార్యకర్తల పిల్లలకు ఉచితంగా చదువు అదేవిధంగా ట్రస్టు క్యాన్సర్ హాస్పటల్ లో 10% డిస్కొంట్తో ముందుకు తీసుకు వచ్చినటువంటి గొప్ప ఘనుడు నారా లోకేష్ బాబు అదేవిధంగా రానున్న కాలంలో నారా లోకేష్ నాయకత్వంలో మనమందరము కూడా ముందుండి నడవాలని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో నిమ్మకాయలు ఏడుకొండలు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మాజీ కార్యదర్శి, సింగరేణి కలెరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, ముదిగంటి దామోదర్ రెడ్డి టిఎన్టియుసి పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు, పెగడపల్లి రాజనర్సు కార్పొరేషన్ అధ్యక్షులు, కోండి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి, బేక్కం వీరేందర్ టి ఎన్ ఎస్ ఎఫ్, రాష్ట్ర కార్యదర్శి,నా రెడ్డి స్వరాజ్యం రాష్ట్ర మహిళా మాజీ కార్యదర్శి, కూసి నర్మదా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు, మాటేటి లక్ష్మి మహిళా అధ్యక్షురాలు, గుండబోయిన ఓదెలు సీనియర్ నాయకులు,చిటికెల రాజలింగం, సంఘం రాజు, వాజిద్, సుందిళ్ల స్వామి, ఇందారం జి,రాజబాబు. తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**తెలంగాణ మార్చి 29, నేషనలిస్ట్ వాయిస్ :**

ఆర్మూర్, నేషనలిస్ట్ వాయిస్, మార్చి 29 :- ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తా వద్ద ఈ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ హాజరయ్యారు. ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా ఇటువైపుగా వెళ్లే బాటసారులకు, ప్రజలకు, దుకాణ దారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు రాంప్రసాద్, రామచందర్, వినోద్, వినోద్ తమ్మె దినేష్ , చిరంజీవి గంగాధర్ ,నవీన్ కర్తన్ రవి జెరాక్స్ , భరత్, సమద్ తదితరులు పాల్గొన్నారు.




## ఒకే యుద్ధనౌక.. 33 దేశాలను ఆశ్చర్యపరిచిన భారత జలాంతర్గామి ఫిలిప్పీన్స్ ఘనత

**తెలంగాణ మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్**



విశాఖపట్నం సమీపంలో జరిగిన 'మిలన్ 2026' అంతర్జాతీయ నౌకాదళ విన్యాసాల్లో, భారత నౌకాదళానికి చెందిన జలాంతర్గామిని ఫిలిప్పీన్స్ దేశపు యుద్ధనౌక 'బీఆర్పీ మిగెల్ మాల్వర్' విజయవంతంగా గుర్తించి రికార్డు సృష్టించింది.30కంటే ఎక్కువ దేశాలు పాల్గొన్న ఈ విన్యాసాల్లో, కేవలం ఫిలిప్పీన్స్ యుద్ధనౌక మాత్రమే భారత జలాంతర్గామిని గుర్తించగలిగింది. 'మిలన్ 2026' ఉమ్మడి విన్యాసాల్లో అమెరికా, రష్యా వంటి అగ్రరాజ్యాలతో సహా మొత్తం 33 యుద్ధనౌకలు పాల్గొన్నాయి.అత్యంత కఠినమైన 'యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్' (జలాంతర్గామి నిరోధక యుద్ధం) శిక్షణ సమయంలో, సముద్ర గర్భంలో దాగి ఉన్న భారత జలాంతర్గామిని ఫిలిప్పీన్స్ అత్యాధునిక క్షిపణి వాహక నౌక 'మిగువెల్ మాల్వర్' ఖచ్చితంగా గుర్తించగలిగింది.ఫిలిప్పీన్స్ నౌకాదళ ప్రతినిధి రియర్ అడ్మిరల్ రాయ్ విన్సెంట్ ట్రినిడాడ్ మాట్లాడుతూ,"విశాఖపట్నం సమీపంలో జరిగిన విన్యాసాల్లో పాల్గొన్న 33 యుద్ధనౌకల్లో, భారత జలాంతర్గామిని గుర్తించిన ఏకైక నౌక మా 'మాల్వర్'. ఇది మా నౌకాదళ సామర్థ్యానికి స్పష్టమైన సాక్ష్యం. సముద్ర గర్భంలో వ్యాపించే శబ్దాల సూత్రాలను గమనించడం ద్వారా మా సిబ్బంది ఈ ఘనత సాధించారు" అని తెలిపారు.అయితే, ఫిలిప్పీన్స్ నౌకాదళ సాంకేతికత ఇతర అభివృద్ధి చెందిన దేశాల మాదిరిగా ఎక్కువగా అభివృద్ధి కాలేదని ఆయన పేర్కొన్నారు. అయినప్పటికీ, సైనికుల వ్యక్తిగత నైపుణ్యం, సముద్ర ప్రవాహాలు మరియు ధ్వని తరంగాలను గమనించే తెలివితేటలు ఈ ఘనత సాధించడానికి కీలకం అయ్యాయి.గత ఫిబ్రవరి 17 నుంచి 26 వరకు జరిగిన ఈ విన్యాసాల్లో, ఫిలిప్పీన్స్ దేశం మొదటిసారిగా పాల్గొంది. మొదటి ప్రయత్నంలోనే భారత జలాంతర్గామిని గుర్తించడంతో, ఆసియా ప్రాంతంలో ఫిలిప్పీన్స్ నౌకాదళ ప్రాముఖ్యత పెరిగిందని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## శివయ్య పిలుస్తున్నాడని.. డిప్రెషన్‌లో యువతి అదృశ్యం

**తెలంగాణ మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్**


తెలంగాణ : మేడిపల్లిలో నివాసముంటున్న మధుహసిత(19) అనే యువతి 'నన్ను శివయ్య పిలుస్తున్నాడు, నేను వెళ్లిపోతున్నా' అని లేఖ రాసి అదృశ్యమైంది. గతంలో ఓ యువకుడితో పరిచయం ఏర్పడటంతో కుటుంబ సభ్యులు మందలించగా, అతనితో మాట్లాడటం మానేసింది. ఈ నెల 27న సాయంత్రం తల్లి ఇంటికి రాగా యువతి కనిపించలేదు. ఇంట్లో లభించిన లేఖలో తాను డిప్రెషన్‌లో ఉన్నానని, లార్డ్ శివయ్య పిలుస్తున్నాడని పేర్కొంది. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.



## నేషనల్ లోక్ అదాలత్‌లో రికార్డు స్థాయిలో కేసుల పరిష్కారం:

### వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా,

**నేషనలిస్ట్ వాయిస్ వికారాబాద్ జిల్లా**



వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన నేషనల్ లోక్ అదాలత్ (28.03.2026) అత్యంత విజయవంతమైందని, గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యాయని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఙూ గారు ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలోని అన్ని సబ్-డివిజన్ల పరిధిలో పోలీసులు, న్యాయశాఖ సమన్వయంతో పనిచేయడం వల్ల ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని ఆమె కొనియాడారు.?ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా మొత్తం 3195 కేసులు పరిష్కారం కావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఇందులో ముఖ్యంగా 441 ఛీ×= కేసులు, 2694 ఙఙ (డీడీ) కేసులు, మరియు 60 ఈ-పెట్టి (జు-జూవ్ఎ) కేసులు పరిష్కరించబడ్డాయని వివరించారు. ఈ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారుల మధ్య రాజీ కుదిర్చి, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని, తద్వారా సామాన్య ప్రజలకు సమయం మరియు ఖర్చు ఆదా అయ్యాయని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.?సబ్-డివిజన్ల వారీగా చూస్తే, తాండూరు సబ్-డివిజన్ అత్యధికంగా 1686 కేసులను పరిష్కరించి ప్రథమ స్థానంలో నిలవగా, పరిగి సబ్-డివిజన్ 846 కేసులు, వికారాబాద్ సబ్-డివిజన్ 631 కేసులను పరిష్కరించాయని ఎస్పీ గారు గణాంకాలను వివరించారు. ఒక్క రోజే (28.03.2026) జిల్లా వ్యాప్తంగా 157 ఛీ×= కేసులను పరిష్కరించి లక్ష్యానికి మించి ఫలితాలను సాధించామని ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి, జిల్లాలో పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించి ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించాలని అధికారులను కోరారు. చట్టపరమైన చిక్కుల నుంచి ప్రజలు విముక్తి పొందేందుకు లోక్ అదాలత్ ఒక మంచి వేదిక అని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా గారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.?ఇంతటి భారీ స్థాయిలో కేసుల పరిష్కారానికి కృషి చేసిన అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, ఙజ=దీ డీఎస్పీ జానయ్య, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య, పరిగి డీఎస్పీ శ్రీనివాస్,జిల్లా లోని సీఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బందిని ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

# రామగుండం కమిషనరేట్ పరిధిలో జాతీయ మెగా లోక్ అదాలత్‌లో మొత్తం 8,120 కేసులు పరిష్కరించబడ్డాయి.

## 84 సైబర్ క్రైమ్ కేసుల్లో బాధితులకు - రూ.61,00,626/- తిరిగి అందజేత రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝూ

**గోదావరిఖని మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్**

28-మార్చి 2026న నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి,మంచిర్యాల జోన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదై అండర్ ఇన్వెస్టిగేషన్ మరియు కోర్టు విచారణలో ఉన్న కాంపౌండబుల్ ఐపీసీ కేసులు 674, ఎస్ ఎల్ ఎల్ కేసులు 17 పరిష్కరించబడ్డాయి. ఇ-పెట్టి కేసులు 2,537 పరిష్కరించబడ్డాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 4,892 పరిష్కరించబడ్డాయి.మొత్తం 8,120 కేసులు పరిష్కరించబడ్డాయి సైబర్ నేరాలకు సంబంధించి రామగుండం కమిషనరేట్ పరిధిలో 75 కేసుల్లో బాధితులకు తిరిగి రిఫండ్ అయిన మొత్తం రూ.33,10,325/-సిసిపిఎస్ పోలీస్ స్టేషన్, రామగుండంలో నమోదైన 9 కేసుల్లో బాధితులకు తిరిగి రిఫండ్ అయిన మొత్తం రూ.27,90,301/-మొత్తం 84 సైబర్ నేరాలకు సంబంధించి బాధితులకు తిరిగి రిఫండ్ అయిన మొత్తం రూ.61,00,626/- అందజేయబడిందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు.ఈ సందర్భంగా సీపీ గారు మాట్లాడుతూ... లోక్ అదాలత్ ద్వారా పెట్టి కేసులు, ట్రాఫిక్, ఎక్సైజ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర స్వల్ప చట్టపరమైన కేసులు వేగంగా పరిష్కరించబడగా, పెండింగ్ కేసుల పరిష్కారంతో ప్రజలకు సమయం మరియు ఖర్చు ఆదా అయిందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కేసుల పరిష్కారానికి సహకరించినట్లు తెలిపారు.పోలీస్ స్టేషన్ల సిబ్బంది సమన్వయంతో ఈ విజయవంతమైన ఫలితాలు సాధించబడ్డాయని పేర్కొన్నారు.గత 15 రోజులుగా రామగుండం పోలీస్



కమిషనరేట్ అధికారులు,కోర్టు సిబ్బంది కేసుల్లో ఉన్న పక్షాలను స్వయంగా కలిసి రాజీ మార్గమే ఉత్తమ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించడంతో లక్ష్యానికి మించి కేసులు పరిష్కరించబడ్డాయని తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులు, సిబ్బందిని కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ గారు అభినందించారు. త్వరలో సిబ్బందికి మరియు ప్రతిరోజూ మానిటరింగ్ చేసిన అధికారులకు రివార్డులు అందజేస్తామని తెలిపారు. కమిషనరేట్‌లో సమావేశాలు నిర్వహిస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన రెండు జోన్ల ప్రధాన న్యాయమూర్తులు మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రతిరోజూ శాంతి భద్రతలను పరిరక్షిస్తూ,కోర్టు డ్యూటీలను పర్యవేక్షిస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన అధికారులు,సిబ్బంది తదితరులను సీపీ ప్రత్యేకంగా అభినందించారు.

# ఏప్రిల్ 1న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కు కదలిరండి...

## జిల్లా కార్మిక సంఘాల జాయింట్ సమావేశం పిలుపు

**ద్వారక నగర్ మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్**

కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఆదివారం పెద్దపెల్లి జిల్లా కార్మిక సంఘాల సమావేశం గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో కామ్రేడ్ ఈ నరేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశం కు ఐ ఎన్ టీ యూసీ భూమల చందర్.. ఏఐటీయూసీ కడారి సునీల్.. సిఐటియు ఏ ముత్యం రావు.. టియుసిఐ తోకల రమేష్..ఐ ఎఫ్ టి యు బి అశోక్..లు హాజరై మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటవ తేదీన పెద్దపల్లి జిల్లాలో ఆల్ డిపార్ట్మెంట్లు, కంపెనీలు కార్క ణాలు, ఎన్టిపిసి, ఆర్ఎఫ్సిఎల్ ,సింగరేణి. అన్ని మండల కేంద్రాలు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం, పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్రంలో నాలుగు లేబర్ కోడుల ను. అమలు చేయడం లేదని ఏకగ్రీవంగా తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్నికీ కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసుకొని కార్మిక వర్గాన్ని ఆదుకొని కార్మిక చట్టాలను కాపాడాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్మిక సంఘాల ప్రతినిధులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్, సిపెల్లి రవీందర్, ఈసంపల్లి రాజేందర్, ఈదునూరి రామకృష్ణ, ఐ రాజేశం, రాజేశ్వరరావు, ఎడ్ల రవికుమార్, మట్ల సమ్మయ్య, చింతల శేఖర్. తదితరులు పాల్గొన్నారు



# అత్యాచార బాధితుల పేర్లు వెల్లడించరాదు: సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ, మార్చి 29: నేషనలిస్ట్ వాయిస్**

లైంగిక దాడులకు గురైన బాధితుల ఆత్మగౌరవాన్ని, గోప్యతను కాపాడాల్సిన విషయంలో దేశ అత్యున్నత న్యాయస్థానం మరోసారి అత్యంత కీలకమైన ఆదేశాలు జారీ చేసింది. అత్యాచార బాధితుల వివరాలను వెల్లడించడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, కొన్ని కచ్చితమైన మార్గదర్శకాలు పాటించాలని స్పష్టం చేసింది.అత్యాచార బాధితుల పేర్లను ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలలో ముద్రించడం, ప్రచురించడం చేయకూడదు. ఇది వరకు వెల్లడించిన తీర్పుల్లో బాధితులు, వారి కుటుంబీకుల పేర్లను ప్రస్తావించడం వల్ల వారు మానసిక క్షోభకు గురవుతారని ధర్మాసనం పేర్కొంది. బాధితుల వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచడం వారి సామాజిక భద్రతకు అత్యంత ముఖ్యమని కోర్టు ఆదేశించింది. వార్తా సంస్థలు ఈ తరహా కేసులను నివేదించేటప్పుడు బాధితులకు ఇబ్బంది కలగకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించింది. దర్యాప్తు సంస్థలు, ప్రభుత్వ అధికారులు ఛార్జ్‌షీట్‌లు లేదా ఇతర అధికారిక పత్రాల్లో బాధితుల గుర్తింపు బయటపడకుండా చూడాలని కోర్టు హెచ్చరించింది..(లోకల్ టైమ్స్ న్యూస్ తెలంగాణ




# మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎర్త్ అవర్ నిర్వహించారు

**తెలంగాణ మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్**




పర్యావరణ పరిరక్షణ కొరకు ఎర్త్ అవర్-2026 సందర్భంగా సోమసుందరం పురవిదుల్లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మక్తాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జలందర్ గౌడ్ మాట్లాడుతూ, ఎర్త్ అవర్ అనేది ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే వాతావరణ దినోత్సవం అని, గ్లోబల్ వార్మింగ్ కారణంగా కాలుష్యం వెదజల్లే విష వాయువులతో ఓజోన్ పొర రోజు రోజుకు క్షిణించడంతో సూర్యుని నుండి వెలువడే ఉష్ణోగ్రతలు నేరుగా జీవరాశుల పై పడడంతో డాక్టర్లు గుర్తుపట్టలేనంతగా విష వ్యాధులు సోకి మనుషులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎర్త్ అవర్ కార్యక్రమం ద్వారా ప్రకృతిని పరిరించుకోవడానికి మన వంతు బాధ్యతగా ప్లాస్టిక్ వాడకం దగ్గించి, పర్యావరణ పరిరక్షన పరిరక్షణ ఉనికి ప్రశ్నార్థకంగా మారినందున భూమిని కాపాడుకుందాం అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా, 1 గంట పాటు స్వచ్ఛందంగా మన ఇండ్లలో, ఆఫీసులలో లైట్లు, ఎసి, ఫ్యాన్స్, కంప్యూటర్స్ విద్యుత్ కాంతులను నిలిపివేసి... చంద్రుడి నుండి వచ్చే ప్రకృతి చల్లదనాన్ని ఆస్వాదిస్తూ కాలుష్యం నుండి ప్రకృతిని కాపాడుకుందాం అని కోరారు.పర్యావరణ పరిరక్షణ పెంచుట కొరకు తీసుకోవలసిన చర్యలను ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ముఖ్యంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటినట్లైతే పర్యావరణాన్ని పరిరక్షించినవారవుతాము అని పేర్కొన్నారుభావితరాలకు ఆక్సిజన్ అందించడం కోసం ఎర్త్ అవర్ కార్యక్రమాన్ని ఝన్ష్రుశ్రీఝ ఫౌండేషన్ గత పదిహేడు సంవత్సరాల నుండి నిర్విరామంగా నిర్వహిస్తున్నాము మనం చేసే చిన్న చిన్న పనులతో భూమిని కాపాడవచ్చు. ఉదా: ప్లాస్టిక్ వాడకం తగ్గించడం, మొక్కలు నాటడం, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, విద్యుత్ శక్తిని ఆదా చేయడం, వాహనాలు వాడకం తగ్గిద్దాం, ఈ పనులు మనం చేయగలిగితే భూతాపాన్ని తగ్గించవచ్చు అని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు జె.వి. సూర్య ప్రకాష్, నర్సింహ్మా చారి, ఎంఎల్ హరికుమార్, కె. వెంకట్ మోహన్, డి. ప్రకాష్, ఎం శ్రవణ్ కుమార్, జెవి సుబ్రహ్మమణ్యం, పి. మధుసుధన్, డి. శ్రీధర్ గౌడ్, కె. కృష్ణ, జె.వి. భాస్కర్, జి. కిరణ్ కుమార్, వెంకటేష్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోల్ బెల్ట్ ప్రాంతంలో పలు రంగాలలో ప్రతిభావంతులను గుర్తించి హైదరాబాద్ తారా ఆర్ట్స్ అకాడెమీ నల్లవజ్రం, ఉగాది పురస్కారాలను అందజేయడం ప్రశంసనీయం

**తెలంగాణ మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్**

కోల్ బెల్ట్ ప్రాంతంలో పలు రంగాలలో ప్రతిభావంతులను గుర్తించి హైదరాబాద్ తారా ఆర్ట్స్ అకాడెమీ నల్లవజ్రం, ఉగాది పురస్కారాలను అందజేయడం ప్రశంసనీయమని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సంకె రాజేష్ ను అతిథులు అభినందించారు. తారా ఆర్ట్స్ అకాడెమీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి స్థానిక మార్కండేయ కాలనీలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉగాది కళోత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఎన్సీపీ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ మేకల శ్రీధర్ యాదవ్, సాంస్కృతిక సారథి రాష్ట్ర బాధ్యులు అంతడుపుల నాగరాజు, ఇతర అతిథులు మాట్లాడుతూ ప్రతి రంగంలోనూ విశేష సేవలందిస్తున్న వారు తమ సేవలకు గుర్తింపుగా ఒక చిన్న ప్రశంస కోరుకోవడం సహజమని, రాష్ట్ర వ్యాప్తంగా కోల్ బెల్ట్ విస్తరించి ఉన్న ప్రాంతాలలో సింగరేణి సంస్థతో బంధం, అనుబంధం ఉన్న కవులు, కళాకారులు, రచయితలు, క్రీడాకారులు, పాత్రికేయులు, వైద్యులు తదితర రంగాలవారికి అవార్డులు అందజేయడం ప్రశంసనీయమన్నారు. దేశ, విదేశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న తారా ఆర్ట్స్ అకాడెమీ గోదావరిఖని వేదికగా 2021, 2023, 2026 లో కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. కాగా కార్యక్రమానికి ముందు అతిథులు, పురస్కార గ్రహీతలకు నిర్వాహకులు మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు సంకె రాజేష్ అధ్యక్షత వహించగా, పలు రంగాలకు చెందిన ఈద రామ్ చందర్, పందిల్ల శ్యాం సుందర్, డాక్టర్ జి.రమేష్ బాబు, శ్రీనిధి, జి.మోహన్, బోడకుంట వెంకటరాజం, తిప్పబత్తిని అంజయ్య, గంధం శ్రీనివాస్, కొమ్ము అశోక్ తదితరులకు నల్ల వజ్రం, ఉగాది పురస్కారాలను అందజేయగా ప్రముఖ సినీ సంగీత దర్శకులు ఘంటాడి కృష్ణ సంగీత విభావరి, కళాకారుల నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. ఇంకా ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు కవ్వంపల్లి స్వామి, దామెర శంకర్, మేజిక్ రాజా, దయా నర్సింగ్,చంద్రపాల్, చీకటి అంజయ్య, కనకం రమణయ్య, చల్లా ప్రవీణ్, గజెల్లి రాజలింగు, పెద్దుల్ల శ్రీనివాస్, నర్సయ్య, పలు జిల్లాలకు చెందిన పురస్కార, అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

# అపరమేధావి డా.గుగ్గిళ్ళ దివ్యమూర్తికి కరీంనగర్ లో జాతీయస్థాయి ఉగాది నటరాజ అవార్డు

**కరీంనగర్ జిల్లా,మార్చి 29, నేషనలిస్ట్ వాయిస్**

ఖమ్మం జిల్లా,నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ల దివ్యమూర్తికి ఆదివారం నాడు కరీంనగర్ లోని కళాభారతి లో జాతీయస్థాయి ఉగాది నటరాజ అవార్డు లభించింది.ఈ అవార్డును దివ్యమూర్తికి శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ వారు దివ్యమూర్తి సేవలను గుర్తించి ఇవ్వడం జరిగింది.ఉగాది సంబరాల్లో భాగంగా సంస్థ అధినేత నక్కా అశోక్ మరియు ప్రముఖ అడ్వకేట్ కట్టా రమేష్ చేతుల మీదుగా దివ్యమూర్తి తీసుకోవడం జరిగింది.దివ్యమూర్తి ప్రతిభను చూసి ఈ అవార్డు అతనికి ఇస్తున్నట్లు సంస్థ సభ్యులు తెలియజేశారు.తదనంతరం దివ్యమూర్తిని సంస్థ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ అవార్డు రావడం తనకు సంతోషంగా ఉందని,సన్మానం జరగడం కూడా సంతోషంగా ఉందని గుగ్గిళ్ళ దివ్య మూర్తి తెలియజేశారు.ఇప్పటివరకు తనకు 71 అవార్డులు వచ్చాయని, 129 వేదికల మీద సన్మానం జరిగిందని గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రజాక్,రవికుమార్, పి పూజ, మల్యాల రాజేష్, శ్రీదేవి, మమతా రాణి, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.



# సత్తా చాటిన కాంగ్రెస్ నాయకులు

## -టాప్ 100 పవర్ ఫుల్ జాబితాలో 25వ స్థానంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## -దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర, మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్:**



టాప్ 100 పవర్ ఫుల్ ఇండియన్ జాబితాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తా చాటారని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. ఇందులో 9వ స్థానంలో రాహుల్ గాంధీ, 25వ స్థానంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, 35వ స్థానంలో ప్రయాగాంధీ, 43వ స్థానంలో మల్లికార్జున ఖర్గేలు ఉన్నారన్నారు. భారీ ప్రజాదరణ కలిగిన నాయకులు రికార్డు సృష్టించారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

# ప్రజల ఆరోగ్యం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ :

## రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవంలో

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**తెలంగాణ మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్**

కంటోన్మెంట్ నియోజకవర్గం లోని వార్డు 5 ఇంద్రపురి రైల్వే కాలనీ పార్క్ లో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆదివారం కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.ఈదైనందిన జీవితంలో ఉరుకులు, పరుగులతో ప్రజలు ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించవద్దని, ఆరోగ్యం బాగుంటేనే మనందరం ఇంకా ఉత్సాహంగా పని చేస్తామని, మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వం కూడా అవసరమని అన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి నిధులు కేటాయించి కాలనీ, బస్తీ లలో ఉన్న పార్క్ లలో ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేస్తుందని, ప్రజలు వీటిని ఉపయోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కాలనీ వాసులతో చెప్పారు.ఈ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ వెంట కాలనీ ప్రెసిడెంట్ సాల్మన్, కోశాధికారి సుఖ్ ధామ్, చంద్రశేఖర్, నాయకులు పెద్దాల నరసింహ, నాగేందర్ యాదవ్ తదితరులు ఉన్నారు.





# ఐపీఎల్-2026: నేడు ఎం ఐ వర్సెస్ కేకేఆర్

**తెలంగాణ మార్చి 29 నేషనలిస్ట్ వాయిస్**

ఐపీఎల్-2026లో భాగంగా ఆదివారం ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య వాంఖడే స్టేడియంలో మ్యాచ్ జరగనుంది. ఈ రెండు జట్లు ఇప్పటివరకు 35 సార్లు తలపడగా.. 24 విజయాలతో ముంబై ఇండియన్స్ ఆధిక్యంలో ఉంది. అయితే వీ× జం ఖఖ= మ్యాచ్ చరిత్రలో అత్యధిక స్కోరు (232) , అత్యల్ప స్కోరు (67) కేకేఆర్ పేరిటే ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాత్రి 7.30 గంటలకు ప్రారంభం కానున్న ఈ మ్యాచ్ మరింత ఆసక్తికరంగా మారింది.




# వీరశైవ లింగాయత్ సమాజ సమస్యలు పరిష్కారానికి కృషి.

## : టీజీఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి


**సంగారెడ్డి నేషనలిస్ట్ వాయిస్ మార్చి 29**

సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లిలో ఆదివారం నిర్వహించిన వీరశైవ లింగాయత్ సమాజ సమావేశం రాజకీయ, సామాజిక ప్రాధాన్యతను సంతరించుకుంది. పీఎస్ఆర్ గార్డెన్ వేదికగా జిల్లా అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింలు అధ్యక్షతన, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి టీజీఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సమాజ సమస్యలపై స్పందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వీరశైవ లింగాయత్ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. సమాజ అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా బసవ భవనం నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.సమాజ ఐక్యతే అభివృద్ధికి మూలమని పేర్కొంటూ, అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. శైవ సంప్రదాయాలకు ప్రతీక అయిన బసవేశ్వరుడు చూపిన మార్గంలో నడవాలని సూచించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన ఈ సమావేశంలో మహిళల భాగస్వామ్యం విశేషంగా కనిపించింది. మహిళల పాత్రను గుర్తించడంతో పాటు వారి సమస్యలపై కూడా చర్చించారు. సమాజ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు మరెల్లి అడవప్ప, వెన్న చక్రేశ్వర్, అశోక్, మహిళా విభాగానికి చెందిన అరుణ, శారద, కోశాధికారి సంతోష్ పాటిల్, అణిశెట్టి జయప్రకాష్, జిల్లా అధికార ప్రతినిధి శరత్ బాబు, మీడియా ఇన్‌చార్జ్ మల్లేశం, మండల తాలూకా అధ్యక్షులు శివకుమార్, నాగేశ్వర్, సతీష్ పాటిల్, మాటూరి సంతోష్, ప్రసాది రవిశంకర్, నవీన్, మహిళా సర్పంచులు, కౌన్సిలర్లు మరియు వీరశైవ సమాజ సభ్యులు పాల్గొన్నారు.



# రోహిత్, రికెల్టన్ అర్ధశతకాల హోరు.. రికార్డు ఛేదనతో మురిసిన ముంబై..!

: ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌ను ముంబై ఇండియన్స్ విజయంతో ఆరంభించింది. ఆరంభ మ్యాచ్ ఫోబియాను అధిగమిస్తూ రికార్డు విజయంతో కోల్‌కతా నైట్ రైడర్స్(ఖఖ=)కు ముంబై చెక్ పెట్టింది. 221 పరుగుల భారీ ఛేదనలో ఓపెనర్లు రోహిత్ శర్మ(78), రియాన్ రికెల్టన్(81) అటాకింగ్ గేమ్‌తో విరుచుకుపడ్డారు. పవర్ ప్లేలో 80 పరుగులతో గట్టి పునాది వేసిన ఈ ద్వయం మ్యాచ్‌ను ముంబైవైపు తిప్పింది. వీరిద్దరు ఔటైనా కెప్టెన్ హార్దిక్ పాండ్యా (18 నాటౌట్), తిలక్ వర్మ(20)లు ఆడుతూపాడుతూ లాంఛనం పూర్తి చేశారు.పంతొమ్మిదో సీజన్ రెండో మ్యాచ్‌లోనూ రెండొందల లక్ష్యం సరిపోలేదు. వాంఖడేలోనూ బ్యాటర్ల విధ్వంసానికి బౌలర్లు తేలిపోగా ముంబై ఇండియన్స్ బోణీ కొట్టింది. కోల్‌కతా నైట్ రైడర్స్ నిర్దేశించిన 221 పరుగుల భారీ ఛేదనలో ముంబై ఓపెనర్లు రోహిత్ శర్మ(78), రియాన్ రికెల్టన్(81) బౌండరీలతో రెచ్చిపోయారు. ఫుల్ షాట్లతో హిట్‌మ్యాన్, స్టన్నింగ్ షాట్లతో రికెల్టన్ అలరించగా పవర్ ప్లేలోనే 80 పరుగులు దాటిన ముంబై స్కోర్ బోర్డు ఆ తర్వాతా పరుగులు పెట్టింది.




# వాంఖడేలో దంచేసిన రహానే, రఘువంశీ..

## రికార్డు లక్ష్యాన్ని ముంబై ఛేదించేనా..!


ఐపీఎల్ ఆరంభ పోరులో కోల్‌కతా నైట్ రైడర్స్ భారీ స్కోర్‌తో ముంబై ఇండియన్స్‌కు సవాల్ విసిరింది. ముంబై కంచుకోట వాంఖడేలో ఓపెనర్లు అజింక్యా రహానే(67), ఫిన్ అలెన్(37)లు శుభారంభంతో కోల్‌కతా ఇన్నింగ్స్‌కు ఊపునిచ్చారు. అలెన్ ఔటైనా.. అర్ధ శతకంతో రెచ్చిపోయిన రహానేకు అంగ్‌క్రిష్ రఘువంశీ(51) మెరుపులు తోడవ్వగా ముంబై బౌలర్లు డీలా పడ్డారు. డెత్ ఓవర్లలో వైస్ కెప్టెన్ రింకూ సింగ్(33 నాటౌట్) తన స్టయిల్ విధ్వంసంతో కోల్‌కతా నాలుగు వికెట్ల నష్టానికి 220 పరుగులు చేసింది.పంతొమ్మిదో సీజన్‌లో వరుసగా రెండో మ్యాచ్‌లో రెండొందల స్కోర్ నమోదైంది. వాంఖడేలో ముంబై ఇండియన్స్ బౌలర్లను చితక్కొడుతూ కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటర్లు కొండంత స్కోరందించారు. ఓపెనర్లు అజింక్యా రహానే(67), ఫిన్ అలెన్(37) శుభారంభమివ్వగా.. కుర్రాడు అంగ్‌క్రిష్ రఘువంశీ(51) అర్ధ శతకంతో చెలరేగిపోయాడు. టాపార్డర్ మెరుపులతో కోల్‌కతా స్కోర్‌బోర్డు రాకెట్ వేగంతో పరుగులు తీసింది. ఆఖర్లో రింకూ సింగ్(33 నాటౌట్) తన మార్క్ విధ్వంసం సృష్టించాడు.




# తొలి బ్రేకిచ్చిన శార్దూల్..

## బౌండరీలతో చెలరేగుతున్న రహానే..!

ఐపీఎల్ ఆరంభ పోరులో కోల్‌కతా నైట్ రైడర్స్ ఓపెనర్లు దంచేశారు. టాస్ ఓడినా తగ్గేదేలే అంటూ అజింక్యా రహానే(36 నాటౌట్), ఫిన్ అలెన్(37) లు పోటాపోటీగా బౌండరీలతో వాంఖడేనే హోరెత్తించారు. పాండ్యా ఓవర్లో 2 సిక్సర్లు, మూడు ఫోర్లతో రెచ్చిపోయిన ఈ ద్వయం స్కోర్ 50 దాటించింది. సునామీలా చెలరేగుతున్న ఈ జంటను శార్దూల్ ఠాకూర్ విడదీసి ముంబైకి బ్రేకిచ్చాడు. బౌండరీ లైన్ వద్ద తిలక్ వర్మ సులువైన క్యాచ్ పట్టగా అలెన్ వెనుదిరిగాడు. దాంతో, పవర్ ప్లేలో కేకేఆర్ వికెట్ నష్టానికి 78 రన్స్ చేసింది.టాస్ ఓడిన కోల్‌కతాకు ఓపెనర్లు అజింక్యా రహానే(36 నాటౌట్), ఫిన్ అలెన్(37) శుభారంభమిచ్చారు. వాంఖడేలో ముంబై బౌలర్లను బెంబేలెత్తిస్తూ బౌండరీలతో విరుచుకుపడ్డారు. బౌల్ట్ వేసిన తొలి ఓవర్లోనే సిక్సర్‌తో రహానే తన ఉద్దేశం చాటగా.. అరంగేట్రం కుర్రాడు ఘజన్‌ఫర్‌కు అలెన్ చుక్కలు చూపించాడు. హార్దిక్ పాండ్యా వేసిన నాలుగో ఓవర్లో రెచ్చిపోయిన ఈ ద్వయం 26 పరుగులు పిండుకుంది.తొలి రెండు బంతుల్ని రహానే సిక్సర్లుగా మలచగా.. అలెన్ మూడు ఫోర్లతో చెలరేగాడు. ఈ జోడీని విడదీసేందుకు శార్దూల్ ఠాకూర్‌కు బంతి అందించిన కెప్టెన్ పాండ్యా ఫలితం రాబట్టాడు. సిక్సర్‌కు యత్నించిన అలెన్ బౌండరీ వద్ద తిలక్‌కు దొరికాడు. వీరిద్దరి వీరబాదుడుతో పవర్ ప్లేలో కోల్‌కతా 78 పరుగులు చేసింది.




# టాస్ గెలిచిన ముంబై..

## ఓపెనింగ్ ఫోబియాను అధిగమించేనా..!

ఐపీఎల్ ఆరంభ మ్యాచ్‌లో వరుసగా ఓటమి పాలవుతున్న ముంబై ఇండియన్స్ ఈసారి కోల్‌కతా నైట్ రైడర్స్ సవాల్‌కు సిద్ధమైంది. వాంఖడే స్టేడియంలో కోల్‌కతాపై పది విజయాలతో రికార్డు నెలకొల్పిన ముంబై.. అదిరే ఆటతో టోర్నీని మొదలెట్టాలనే కసితో ఉంది.సొంత మైదానంలో టాస్ గెలిచిన ముంబై సారథి హార్దిక్ పాండ్యా బౌలింగ్ ఎంచుకున్నాడు. ప్రధాన పేసర్లు గాయాలతో టోర్నీకి దూరమవ్వగా.. అనుభవంలేని బౌలర్లతో ఆడుతున్న అజింక్యా రహానే బృందాన్ని బ్యాటర్లే ఆదుకోవాల్సి ఉంది.

**ముంబై తుది జట్టు :**

రోహిత్ శర్మ, రియాన్ రికెల్టన్(వికెట్ కీపర్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా(కెప్టెన్), షెర్ఫానే రూథర్‌ఫోర్డ్, నమన్ ధిర్, శార్దూల్ ఠాకూర్, మయాంక్ మార్కండే, ఘజన్‌ఫర్, బౌల్ట్, బుమ్రా.

**కోల్‌కతా తుది జట్టు :**


ఫిన్ అలెన్, అజింక్యా రహానే(కెప్టెన్), కామెరూన్ గ్రీన్, అంగ్‌క్రిష్ రఘువంశీ(వికెట్ కీపర్), రింకూ సింగ్, రమన్‌దీప్ సింగ్, అనుకుల్ రాయ్, సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి, వైభవ్ అరోరా, ముజరబానీ.

**ఇంప్యాక్ట్ సబ్స్ ముంబై :**

సూర్యకుమార్ యాదవ్, కార్బిన్ బాష్, రాబిన్ మిన్జ్, రాజ్ బవా, అశ్వనీ కుమార్. కోల్‌కతా : మనీశ్ పాండే, రొవ్‌మన్ పావెల్, కార్తిక్ త్యాగి, సౌరభ్ దూబే, తేజస్వీ దహియా.




# మళ్లీ రింగ్‌లోకి మణిపూర్ మణిపూస.. ప్రొఫెషనల్ బాక్సింగ్‌కు సై..!




భారత బాక్సింగ్ దిగ్గజం మేరీ కోమ్(మీుతీఎ ఖశీఎ) మళ్లీ రింగ్‌లో అడుగుపెట్టనుంది. వీడ్కోలు పలికిన మణిపూర్ మణిపూస ఇకపై ప్రొఫెషనల్ బాక్సింగ్ లో చెలరేగాలని భావిస్తోంది. వయోపరిమితి కారణంగా అమెచ్చూర్ బాక్సింగ్‌లో పోటీ పడేందుకు అవకాశం లేనందున ప్రొఫెషన్ బాక్సింగ్ మీద కన్నేసినట్టు ఆమె తెలిపింది. ఆదివారం ఫిట్ ఇండియా 67వ సైకిల్ ర్యాలీలో పాల్గొన్న ఆమె ఈ విషయాన్ని ధ్రువీకరించింది.మహిళా బాక్సింగ్‌లో లెజెండ్‌గా పేరొందిన మేరీ కోమ్ కొత్త ఇన్నింగ్స్ ఆరంభించనుంది. కొన్నాళ్లుగా బాక్సింగ్‌కు దూరమైన ఆమె త్వరలోనే ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో మెరవాలని భావిస్తోందీ ఒలింపిక్ కాంస్య పతక విజేత. 'ఆరుసార్లు వరల్డ్ ఛాంపియన్‌షిప్ గెలుపొందడం చాలా గొప్ప విషయం. వయోపరిమితి కారణంగా దేశం తరఫున అమెచ్యూర్ బాక్సింగ్ ఆడే అవకాశం లేని పరిస్థితి.ఈ సమయంలో నాముందున్న ఆప్షన్ ప్రొఫెషనల్ బాక్సింగ్. ప్రస్తుతం ఈ ఆట గురించి ఆలోచిస్తున్నా. ఈ వయసులోనూ నాలో చేవ తగ్గలేదని ప్రపంచానికి చాటాలనుకుంటున్నా. వయసుతో సంబంధం లేకుండా సాధ్యమైనన్ని రోజులు ఫిట్‌గా ఉండాలని అనకుంటున్నా అని 43 ఏళ్ల మేరీకోమ్ వెల్లడించింది.

## మహిళా బాక్సింగ్‌లో మహారాణి

ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌కు చెందిన మేరీ కోమ్ భారత మహిళా బాక్సింగ్‌లో మహారాణిగా వెలుగొందింది. తన పవర్ పంచ్‌లతో ప్రత్యర్థులను పడగొట్టిన ఈ ఉక్కు మహిళ ఏకంగా ఆరుసార్లు (2002, 2005, 2006, 2008, 2010, 2018) ప్రపంచ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలిచింది. 2012 లండన్ ఒలింపిక్స్‌లో కాంస్యంతో చరిత్ర సృష్టించి మేరీ కోమ్.. ఆసియా గేమ్స్‌లో పసిడి, కాంస్య పతకాలతో మెరిసింది.

# పడవ ప్రమాదంలో ప్రముఖ నటుడు మృతి..


## విషాదాంతమైన షూటింగ్..!



భారతీయ చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. ఒడిశాలో జరిగిన పడవ ప్రమాదంలో బెంగాలీ నటుడు రాహుల్ అరుణోదయ్ బెనర్జీ మరణించాడు. పడవ సీన్ తీస్తుండగా ప్రమాదవశాత్తూ సముద్రంలో పడిపోయిన రాహుల్‌ను వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. కానీ, అప్పటికే ఆయన ప్రాణాలు కోల్పోయాడని వైద్యులు తెలిపారు. దాంతో, ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.బెంగాలీ చిత్ర సీమలో ప్రముఖ నటుడైన రాహుల్ అరుణోదయ్ బెనర్జీ పడవ ప్రమాదంలో మరణించాడు. ఒడిశాలోని తల్సారీ సమీపంలోని సముద్రంలో పడవ నడుపుతున్న సీన్ షూటింగ్ చేస్తుండగా అనుకోకుండా నీళ్లలో పడిపోయాడు రాహుల్. నీళ్లలో పడిన రాహుల్‌ను గమనించిన సహాయక సిబ్బంది పరుగున వెళ్లి.. అతడిని బయటకు తీసుకొచ్చారు.సమీపంలోని ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే ఆయన మరణించాడని డాక్టర్లు చెప్పారు. రాహుల్ మృతదేహాన్ని దిగా స్టేట్ జనరల్ ఆస్పత్రికి తరలించారు. పడవ ప్రమాదానికి సంబంధించిన మరింత సమాచారాన్ని బాలాసోర్ పోలీసుల నుంచి వెస్ట్ బెంగాల్ పోలీసులు ఆరా తీస్తున్నారు. రాహుల్‌కు భార్య, కుమారుడు ఉన్నారు.కోల్‌కతాలో జన్మించిన రాహుల్ అరుణోదయ్ బెనర్జీ సినిమాలపై ఆసక్తితో నటుడిగా మారాడు. 2008లో ఛిరోదిని తుమీ జే అమర్ సినిమాలో నటనతో బెంగాలీ ప్రేక్షకులకు చేరువయ్యాడు రాహుల్. ఈ సినిమాలో నటించిన ప్రియాంక సర్కార్‌ను ప్రేమ వివాహం చేసుకున్నాడు. మనస్పర్థల కారణంగా వీరిద్దరూ 2017లో విడిపోయారు. కానీ, 2023లో మళ్లీ కలిశారు. లవ్ సర్కస్, షోనో మాన్ బోలీ తొమయ్, నా హన్యతే వంటి చిత్రాలతో రాహుల్ నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.

# ‘కల్కి 2’ షూటింగ్‌లో భైరవ ఎంట్రీ ఎప్పుడు..

## ఆ 20 నిమిషాలకి గూస్‌బంప్స్ గ్యారెంటీ



పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సీక్వెల్ చిత్రాల్లో కల్కి 2 ఒకటి. ప్రభాస్ హీరోగా, దర్శకుడు నాగ్ అశ్విన్ రూపొందిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ ఇప్పటికే షూటింగ్ దశలో వేగంగా ముందుకెళుతుంది. భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న ఈ సినిమాలో బాలీవుడ్ దిగ్గజాలు అమితాబ్ బచ్చన్, లోకనాయకుడు కమల్ హాసన్ ఇప్పటికే షూటింగ్‌లో పాల్గొన్నట్టు సమాచారం. వీరి సీన్స్ పూర్తి అయిన తర్వాత ఇప్పుడు అందరి దృష్టి ప్రభాస్ ఎప్పుడు సెట్స్‌లోకి అడుగుపెడతాడన్న దానిపై నిలిచింది. తాజా సమాచారం ప్రకారం, ‘డార్లింగ్’ ప్రభాస్ ఏప్రిల్ 10 నుంచి షూటింగ్‌లో జాయిన్ కాబోతున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఆయన పాత్ర ‘భైరవ’కు సంబంధించిన కీలక సన్నివేశాలు ఈ షెడ్యూల్‌లో తెరకెక్కించనున్నారు. ఈ షెడ్యూల్ ఎన్ని రోజులు కొనసాగుతుందో మాత్రం ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.ఇక ప్రభాస్ ప్రస్తుతం ఇతర ప్రాజెక్టులతో కూడా బిజీగా ఉన్నాడు. దర్శకుడు హను రాఘవపూడి, అలాగే సందీప్ రెడ్డి వంగా దర్శకత్వాల్లో తెరకెక్కుతున్న చిత్రాల్లో ఆయన నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుల మధ్య సమన్వయం చేసుకుంటూ ‘కల్కి 2’ షూటింగ్ పూర్తి చేయాల్సి ఉంది. భారీ బడ్జెట్, స్టార్ కాస్ట్, విజువల్ ఎఫెక్ట్స్‌తో రూపొందుతున్న ఈ సైన్స్ ఫిక్షన్ ఎపిక్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మొదటి భాగం సృష్టించిన హైప్‌ను మించి సీక్వెల్ ఉండబోతుందనే నమ్మకంతో అభిమానులు ఎదురుచూస్తున్నారు. ప్రభాస్ పూర్తి స్థాయిలో షూటింగ్‌లోకి ఎంటర్ అయిన తర్వాత ‘కల్కి 2’ మరింత వేగం అందుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.డెప్త్ తక్కువగా ఉందని మొదటి భాగంపై కొంతమంది అభిప్రాయపడిన నేపథ్యంలో, ఇప్పుడు కల్కి 2లో ఆ లోటును భర్తీ చేసేలా భారీ స్థాయిలో మహాభారత ఎపిసోడ్‌ను ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సీక్వెల్‌లో దాదాపు 20 నిమిషాల పాటు కొనసాగే మహాభారత ఘట్టాలు ప్రధాన హైలైట్‌గా నిలవనున్నాయి. మొదటి భాగంలో కేవలం కొన్ని నిమిషాల పాటు మాత్రమే చూపించిన కురుక్షేత్ర యుద్ధం సన్నివేశాలు, ఈసారి మరింత విస్తృతంగా, గ్రాండ్‌గా తెరపై ఆవిష్కరించబోతున్నారని టాక్. ముఖ్యంగా అశ్వత్థామ శాపం, కర్ణుడు వీరత్వం, శ్రీకృష్ణుడు వ్యూహాలు వంటి కీలక అంశాలను ఈ ఎపిసోడ్‌లో చూపించనున్నట్లు సమాచారం. పురాణ కథనాలను ఆధునిక సైన్స్ ఫిక్షన్‌తో మేళవించిన తీరు భారతీయ సినీ చరిత్రలో కొత్త ట్రెండ్‌ను సృష్టించవచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ 20 నిమిషాల ఎపిసోడ్ థియేటర్లలో ప్రేక్షకులకు విభిన్నమైన విజువల్ అనుభూతిని అందించడమే కాకుండా, బాక్సాఫీస్ వద్ద భారీ రికార్డులకు దారి తీసే అవకాశముందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# గ్లోబల్ స్టేజ్‌పై మెరిసిన ప్రియాంక చోప్రా

## హాలీవుడ్ పాప్ స్టార్ పట్టించుకోలేదంటూ ట్రోలింగ్








ప్రపంచ వేదికలపై భారతీయులు సత్తా చాటుతుంటే గర్వపడాల్సిన సమయంలో, వారినే తక్కువ చేయాలనే ధోరణి ఎంతవరకు సమంజసం అనే చర్చ ప్రస్తుతం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. ఈ వివాదానికి కేంద్రబిందువుగా నిలిచింది బాలీవుడ్ స్టార్ నుంచి గ్లోబల్ ఐకాన్‌గా ఎదిగిన ప్రియాంక చోప్రా. ఇటీవల మిలన్లో జరిగిన ప్రతిష్టాత్మక బల్గారీ జ్యువెలరీ ఈవెంట్‌లో ప్రియాంక తన స్టైల్, గ్రేస్‌తో అందరినీ ఆకట్టుకున్నారు. అయితే ఆ వేడుకలో తీసిన ఒక వీడియోను ఆధారంగా చేసుకుని, హాలీవుడ్ పాప్ స్టార్ దువా లిపా ఆమెను పట్టించుకోలేదంటూ కొందరు నెటిజన్లు ట్రోలింగ్ మొదలుపెట్టారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారి తీశాయి.ఈ ట్రోలింగ్‌పై సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ విశ్వాస్ వర్మ తీవ్రంగా స్పందించారు. “ఒక భారతీయుడు విదేశాల్లో విజయాన్ని సాధిస్తే మనం ప్రోత్సహించాలి. కానీ మనవాళ్లే ప్రియాంక స్థాయిని ప్రశ్నిస్తూ విమర్శించడం బాధాకరం” అని ఆయన పేర్కొన్నారు. అలాగే, ప్రియాంక ఫొటోలు, వీడియోలను వాడుకుని మిలియన్ల వ్యూస్ సంపాదించే పాపరాజీ పేజీలు కూడా ఆమెను అవమానించే విధంగా పోస్టులు చేయడం “విషపూరితమైన మనస్తత్వం”కి నిదర్శనమని ఆయన విమర్శించారు. విశ్వాస్ వర్మ చేసిన ఈ వ్యాఖ్యలకు మంచి స్పందన లభించింది. ముఖ్యంగా ఈ వీడియోను ప్రియాంక చోప్రా స్వయంగా లైక్ చేయడం గమనార్హం. అలాగే ప్రముఖ నటి రవీనా టాండన్, హర్లీన్ సేథి కూడా ఈ వీడియోకు మద్దతు తెలపడం ద్వారా ట్రోలింగ్‌కు వ్యతిరేకంగా నిలిచారు.ప్రియాంక చోప్రా ప్రస్తుతం బల్గారీ బ్రాండ్‌కు గ్లోబల్ అంబాసిడర్‌గా ఉన్నారు. అంటే ఆమె కేవలం ఈవెంట్‌కు హాజరైన అతిథి మాత్రమే కాదు, ఆ బ్రాండ్‌కు ముఖచిత్రం. అదే వేదికపై అన్నా హతావే, జేక్ గిలెన్‌హాల్ వంటి హాలీవుడ్ అగ్ర తారల సరసన సమాన హోదాలో నిలిచారు. ఇలాంటి స్థాయిలో ఉన్న వ్యక్తిని గుర్తింపు లేని వ్యక్తి గా చూపించే ప్రయత్నాలు ఆమె సాధించిన విజయాలను అవమానించడమేనని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. 2015లో క్వాంటికోతో హాలీవుడ్‌లో అడుగుపెట్టిన ప్రియాంక, తర్వాత ‘బేవాచ్’, ‘మ్యాట్రిక్స్’ సిరీస్, సిటాడెల్ వంటి ప్రాజెక్టులతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఇటీవల ది బ్లఫ్ చిత్రంలో ఆమె నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. ప్రస్తుతం తన భర్త నిక్ జోనాస్, కుమార్తె మాల్తీ మేరీతో కలిసి అమెరికాలో నివసిస్తున్న ప్రియాంక, ప్రపంచ వేదికలపై భారతీయుల ప్రతిష్టను పెంచుతున్నారు.



# చాలా హాట్‌గా, బోల్డ్‌గా.. కాక్‌టెయిల్ 2పై కృతిసనన్ కామెంట్స్ వైరల్

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ కృతి సనన్ . మహేశ్ బాబు, నాగచైతన్య వంటి లీడింగ్ హీరోలతో నటించిన ఈ బ్యూటీ ప్రస్తుతం హిందీ సినిమాలపైనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. కృతి సనన్ ప్రస్తుతం కాక్‌టెయిల్ 2 సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. రొమాంటిక్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం జూన్ 19న గ్రాండ్‌గా విడుదల కానుంది.మోడ్రన్ లవ్, ఫ్రెండ్‌షిప్ నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రంలో తన పాత్ర తన కెరీర్‌లో ఇప్పటివరకు పోషించనివిధంగా చాలా హాటెస్ట్ అండ్ బోల్డ్‌గా సాగుతుందని చెబుతోంది కృతిసనన్. అంతేకాదు తన రోల్ ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేయడం ఖాయమంటోంది. ఈ మూవీలో రష్మిక మందన్నా, షాహిద్ కపూర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇందులో రష్మిక మందన్నా, కృతిసనన్ పార్ట్‌నర్స్‌గా కనిపించబోతుండగా.. ఈ కాంబో కథనాన్ని ఆసక్తికరంగా సాగేలా చేస్తుందట.తాజా టాక్ ప్రకారం ఈ ఇద్దరు ఫీ మేల్ స్టార్ల మధ్య వచ్చే సన్నివేశాలు చాలా బోల్డ్‌గా ఉండబోతున్నాయి. ఇదే నిజమైతే సిల్వర్ స్క్రీన్‌పై మరో ప్రయోగాత్మక సినిమాతో ప్రేక్షకులను థ్రిల్ అందించడం పక్కా అయిపోయినట్టే. హోమి అడజానియా డైరెక్ట్ చేస్తున్న కాక్‌టెయిల్ 2 థీమ్, ప్రజెంటేషన్ చాలా బోల్డ్‌గా ఉండబోతుందని బీటౌన్ సర్కిల్ సమాచారం. డేరింగ్ స్టోరీ లైన్, స్టన్నింగ్ కాంబోలో వస్తున్న రాబోతున్న ఈ చిత్రంపై ఇప్పటికే అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656